



నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com

గ్రేటర్ హైదరాబాద్

ఆదివారం 5 అక్టోబర్ 2025 పేజీలు 8


## 2.16 కోట్ల అభివృద్ధి పనులకు

# శంకుస్థాపన

- ఇక మీదట జూబ్లీహిల్స్ ప్రజలకు మౌలిక వసతుల సమస్యలు ఉండకూడదు
- మంత్రి పొన్నం ప్రభాకర్




ఎర్రగడ్డ.మేజర్న్యూస్.. దశాబ్ధల కాలంగా జూబ్లీహిల్స్ నియోజకవర్గం ప్రజలు ఎదుర్కుంటున్న మౌలిక వసతుల సమస్యలపై రానున్న రోజులలో వారికి ఎలాంటి ఇబ్బందులు ఉండకూడదన్నదే కాంగ్రేస్ ప్రభుత్వ ముఖ్య ఎజండా అని ఇన్‌చార్జ్ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ స్పష్టం చేశారు. డివిజన్ పరిధిలోని ఏజీ కాలనీ చౌరస్త, నటరాజ్‌నగర్, బీ.శంకర్‌లాల్ నగర్ బస్తీలలో 2.16 కోట్లతో చేపట్టనున్న అభివృద్ధి పనులకు పొన్నం ప్రభాకర్ శనివారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ జూబ్లీహిల్స్ నియెజకవర్గం పేరులో క్లాస్ అయినా ఇక్కడి బస్తీలలో కాలనీలలో నివసిస్తున్న పేదమద్య తరగతి ప్రజలకు మౌలిక సదుపాయాలలో ఎలాంటి సమస్యలు ఉత్పన్నం కాకుండా ప్రతీ డివిజన్‌లో కోట్ల రూపాయల అభివృద్ధి పనులను కాంగ్రేస్ ప్రభుత్వం చేపడుతుందని తెలిపారు. రాష్ట్రం అభివృద్ధి చెందాలన్న కులమతాలకతీతంగా అన్ని వర్గాల ప్రజలకు సంక్షేమ ఫలాలు అందాలన్నా సెక్యూలర్ పదానికి పేద్ద పీట వేస్తున్న కాంగ్రేస్ పార్టీతోనే సాధ్యపడుతుందని స్పష్టం చేశారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం చేపట్టిన ప్రజా వ్యతిరేక, అవినీతి పాలనతో రాష్ట్ర ప్రజలు విసిగి పోయి కాంగ్రేస్ పార్టీకి పట్టం కట్టారు. అలాగే జూబ్లీహిల్స్‌కు రానున్న ఉప ఎన్నికల్లో నియోజకవర్గం ప్రజలు కాంగ్రేస్ పార్టీకి అండా నిలిచి హస్తం గుర్తు విజయంలో భాగస్వా ములు అవుతారిని ఆశా భావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఎంఎల్‌సీ మిర్జా రహమ్మత్ బేగ్, నగర డిప్యూటీ మేయర్ మోతే శ్రీలతా రెడ్డి, కార్పొరేషన్ చైర్మెన్లు శివసేనా రెడ్డి, గుత్తా అమిత్ రెడ్డి, వెంకట్ రెడ్డి, కంటెస్టెడ్ ఎమ్మెల్యే అభ్యర్ధులు నవీన్ యాదవ్, అజారుద్దీన్, స్థానిక కాంగ్రేస్ పార్టీ నేతలు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## గోదావరి ఫేజ్- 2,3 పనులు

# త్వరలో ప్రారంభం

### అధికారులను ఆదేశించిన ఎండి అశోక్ రెడ్డి



హైదరాబాద్ మెజార్ న్యూస్ (సిటీ ప్రతినిధి): హైదరాబాద్ నగరానికి 20 టీఎంసీల అదనపు నీటిని తరలించడానికి, మూసీ పునరుజ్జీవనంకోసం జంట జలాశయాలను గోదావరి నీటితో నింపడానికి రూ. 7,360 కోట్ల వ్యయంతో గోదావరి తాగునీటి సరఫరా పథకం ఫేజ్-2&3 ప్రాజెక్టు మాస్టర్ బ్యాలెన్సింగ్ రిజర్వాయర్, నీటి శుద్ధి కేంద్రాల పనులను త్వరగా ప్రారంభించాలని జలమండలి ఎండీ అశోక్ రెడ్డీ గారు అధికారులను ఆదేశించారు. తేది.04.10.2025, శనివారం రోజున ప్రాజెక్టులో భాగంగా నిర్మిస్తున్న ఘన్ పూర్ వద్ద నిర్మించనున్న మాస్టర్ బ్యాలెన్సింగ్ రిజర్వాయర్ పనులను సందర్శించారు. ఘన్ పూర్ నుంచి ఉస్మాన్ సాగర్ వరకు ఉన్న 56 కిమీటర్ల మేరకు నిర్మించ తలపెట్టిన రెండు వరుసల పైప్ లైన్ కు పనులకు ఆటంకం కాకుండా తీసుకోవాల్సిన చర్యలను అధికారులతో చర్చించారు. రోడ్ క్రాసింగ్, టన్నెలింగ్ లాంటి సమస్యాత్మక ప్రాంతాల్లో పర్యటించారు. ఈ సందర్భంగా ఎండీ మాట్లాడుతూ ...ఘన్ పూర్ వద్ద నిర్మించనున్న 80 మిలియన్ లీటర్ల మాస్టర్ బ్యాలెన్సింగ్ రిజర్వాయర్, నీటి శుద్ధి కేద్రాల పనులను పనులను త్వరగా ప్రారంభించాలని అధికారులను ఆదేశించారు.గోదావరి డ్రికింగ్ వాటర్ సప్లై పథకం ఫేజ్-1 కింద.. నగర ప్రజల నీటి అవసరాల మిగతా 2లో

# కొండాపూర్‌లో ప్రభుత్వ స్థలంలో అక్రమ నిర్మాణాలు కూల్చేసిన హైడ్రా

## భారీ పోలీసు బందోబస్తు

కొండాపూర్,మేజర్ న్యూస్ : కొండాపూర్లో అక్రమ కూల్చివేతలు చేపట్టింది. ఆర్టీఏ కార్యాలయం పక్కన భిక్షపతి నగర్లో ఉన్న 36 ఎకరాల ప్రభుత్వ స్థలంలో అక్రమ నిర్మాణాలను హైడ్రా సిబ్బంది తొలగించారు. పోలీసు యంత్రాంగంతో కలిసి హైడ్రా సిబ్బంది శనివారం తెల్లవారుజాము నుంచి జేసీబీల సహాయంతో అక్రమ నిర్మాణాలను తొలగించారు. కూల్చివేతల వద్దకు ఎవరినీ పోలీసులు అనుమతించలేదు. రెండు కిలోమీటర్ల దూరంలోనే బారికేడ్లను ఏర్పాటు చేసి స్థానికులను నిలువరించారు.

**హైకోర్టు తీర్పు మేరకు హైడ్రా ఆక్రమణల తొలగింపు :** ఈ భూమిని కొంతమంది కబ్జా చేశారు. గతంలో ఈ భూమి విషయంలో స్థానికులు రంగారెడ్డి కోర్టును ఆశ్రయించగా వారికి అనుకూలంగా తీర్పు వచ్చింది. ఆ తర్వాత దానిని సవాల్ చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం హైకోర్టుకు వెళ్లింది. విచారణ జరిపిన కోర్టు తాజాగా ప్రభుత్వానికి అనుకూలంగా తీర్పు వచ్చింది. హైకోర్టు తీర్పు మేరకు హైడ్రా ఆక్రమణల తొలగింపును చేపట్టింది.



కూల్చివేతలు జరుగుతున్న ప్రాంతానికి సుమారు రెండు కిలోమీటర్ల దూరం నుంచే మీడియా ప్రతినిధులను, స్థానికులను అడ్డుకున్నారు. దీంతో అక్కడ ఏం జరుగుతుందో తెలుసుకోలేని పరిస్థితి ఏర్పడింది.పండుగ పూట తమ నివాసాలు కూల్చివేయడంపై స్థానికులు తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పెద్దపెద్ద భవనాలను వదిలేసి, తమలాంటి పేదల పూరి గుడిసెలు, రేకుల షెడ్లను లక్ష్యంగా చేసుకోవడం అన్యాయమని వారు వాపోతున్నారు. ఇటీవల బతుకమ్మ పండుగ తొలిరోజున గాజుల రామారంలో ఇలాగే కూల్చివేతలు చేపట్టిన విషయాన్ని స్థానికులు గుర్తు చేస్తున్నారు. వరుసగా పండుగల సమయంలో అధికారులు ఇలా వ్యవహరించడం పై సర్వత్రా విమర్శలు వ్యక్తమవుతున్నాయి.

# గోదావరి ఫేజ్- 2,3 పనులు త్వరలో ప్రారంభం

**మొదటి పేజీ తరువాయి :** కోసం ఎల్లంపల్లి ప్రాజెక్టు నుంచి జలమండలి ఇప్పటికే 10 టీఎంసీల నీరు తరలిస్తోంది. తాజాగా పథకంలో రెండు దశల ద్వారా మల్లన్న సాగర్ రిజర్వాయర్ నుంచి మరో 20 టీఎంసీల నీరు వాడుకునే అవకాశం ఉంది. ఈ 20 టీఎంసీల్లో.. 17.5 టీఎంసీలు నగర ప్రజల తాగునీటి అవసరాలకు పోగా, మూసీ ప్రక్షాళనలో భాగంగా.. జంట జలాశయాలను పునరుజ్జీవనం చేసేందుకు మిగిలిన 2.5 టీఎంసీలను ఉపయోగించనున్నారు. ఈ ప్రాజెక్టు వల్ల రెండు లాభాలున్నాయి. ఒకటి హైదరాబాద్ ప్రజల దాహార్తి తీర్చడం, రెండోది.. మూసీ ప్రక్షాళన, జంట జలాశయాల పునరుజ్జీవం చెయ్యడం. ఈ ప్రాజెక్టులో పంప్ హౌజ్ లు, సబ్ స్టేషన్లు, మల్లన్న సాగర్ నుంచి ఘన్ పూర్ వరకు 3000 ఎంఎం డయా భారీ పైపు లైన్ నిర్మించనున్నారు. అంతే కాకుండా ఘన్ పూర్, శామీర్ పేట్ వద్ద 1170 ఎంఎల్డీల సామర్థ్యంతో నీటి శుద్ధి కేంద్రాన్ని (డబ్ల్యూటీపీ) నిర్మించనున్నారు. ఘన్ పూర్ నుంచి ముత్తంగి వరకు పంపింగ్ మెయిన్ నిర్మాణంతో పాటు.. ఇతర పనులు చేపట్టనున్నారు. రెండేళ్లలో ఈ ప్రాజెక్టు నిర్మాణం పూర్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నారు. గోదావరి డ్రింకింగ్ వాటర్ సప్లై స్కీమ్ ఫేజ్ -2%డ%3 ద్వారా 300 ఎంజీడీల నీరు సరఫరా చేస్తారు. ఈ కార్యక్రమంలో ప్రాజెక్టు డైరెక్టర్ టీవీ శ్రీధర్, సీజీఎమ్ మహేష్ కుమార్ లతో పాటు సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# జీవితానికి కొత్త చూపు ...!!

## లక్కరాజు నిర్మల 'అమెరికా పర్యటన'...కవిత్వం!!



ముషీరాబాద్,మేజర్‌న్యూస్ ః సంవత్సరం క్రితం(2024) అమెరికా పర్యటన అంతకుముందు ,దుబాయ్ పర్యటన చేసారు లక్కరాజు నిర్మల ,నరసింహారావు దంపతులు. అమెరికాలో 5నెలల పాటు పొందిన ఆత్మీయత గౌరవం ఓ గొప్ప అనుభూతిని అందుకున్నారు లక్కరాజు నిర్మల, ఆమె సహజంగా కవయిత్రి, ఆధ్యాత్మికతతో పాటు ప్రకృతి ప్రేమికురాలు. ఆషాడమాసం,వరలక్ష్మి వ్రతం,బ్రతుకమ్మ, దసరా, దీపావళి, స్వాతంత్రదినోత్సవం ఈ పవిత్రమైన రోజుల్లో అక్కడి తెలుగు కుటుంబాలతో పెరిగిన సాన్నిహిత్యం, సీనియర్ సిటిజన్స్‌తో కల్సి కదిలిన కాలం.,తిరిగి చూసిన పర్యాటక ప్రాంతాలు ,గుడులు...వీటన్నింటిని ఆమె అనుభవాలుగా,జ్ఞాపకాలుగా కవిత్వంగా, వాస్తవికతలుగా ,వ్యాసాలుగా రాసి మనకు అందించారు లక్కరాజు నిర్మల. ఈ కవిత్వంలోనూ, వ్యాసాల్లోనూ జీవన తాత్త్వికత, ప్రకృతి శక్తులు చేసే సందడి, జీవితంలోని మార్మికతను అర్థం చేసుకునే విధానాల్ని కొత్త చూపును మనకు అందిస్తున్నారు లక్కరాజు నిర్మల! 1.ఆనందాన్ని ఎవ్వరూ ఇవ్వరు.నీలో నీవు పొందాల్సిందే(పేజీ21). 2.బాధపడటం నీకు అలవాటైపోయింది.బాధ లేకుంటే నీవు జీవించలేవు(పే22)-బాధ నీవు సృష్టించుకున్నదే అని తెలిసిన నాడు దాని నుండి విముక్తి సాధ్యం అంటారు ఈ కవయిత్రి. 3.అన్నీ అందరికీ పంచు...బరువు బాధ్యతలు తీరిపోయాయి...చూడాలను కున్నవారిని చూసిరా..ఇవ్వాలనుకున్నవన్నీ ఇచ్చిరా..ఈ విశ్వచైతన్యంతో ప్రార్థించు..రుణం తీరిందని 'మృత్యువును ఆహ్వానిద్దాం!'(పేజీ25). 4. ఆకృతులు వేరైనా ప్రకృతులు ఒక్కటే..మనం వేరైనా ఈ విశ్వం అందరిలో ఒక్కటే(పే 32). 5.కాలం ఎప్పుడూ మారదు..మనుషులు మారుతుంటారు..పరిస్థితులు అవే..సంఘటనలు అటు ఇటు అంతే(పే44). 6.మనసు విప్పి మాట్లాడుకోవడానికి ఒక మనిషి కావాలి..ఎక్కడ దొరుకుతాడు..ఏ వీధిలో అమ్ముతారు(పే47). 7.రాత్రి ,పగలు..రాగ,ద్వేషాలు...విడదీయని బంధాలు.ఒకటి కావాలంటే మరొకటి భరించాల్సిందే(పే58), 8.ఇప్పుడు మేం రిటైర్ అయ్యాం.కాలనీ ఒంటరియ్యింది.ఒక్కొక్క ఇంట్లో ఒక్కరూ,ఇద్దరే..ప్రతి గోడ నీడ నవ్వింది...నీవి కాదు ఏదీ అని(పే70)...ఇలా వుంది ఈ కవిత్వంలోని గొప్ప అనుభవాలు..విస్మయపరుస్తాయి. ఇక వ్యాసాలు ఓ డైరీలా సాగాయి. అమెరికా పర్యటన మొదలైన దగ్గర నుండి ప్రతి చిన్న అంశాన్ని, బంధాలను ఆమె రాసుకున్నారు.' అందరికి ఆనందాన్ని పంచాలన్నదే సృష్టి రహస్యమని' ఆమె తేల్చిచెప్పారు(పే99).ప్రతి మనిషి జీవితంలో తారసపడే 5 గురు వ్యక్తులు, వారి వ్యక్తిత్వలక్షణాలను వినూత్నంగా వివరించారు 'జీవితరహస్యం'చెప్పారు. (పేజీ106).ఈ ఐదుగురు వ్యక్తుల రహస్యాలను తెలుసుకుని వారు ఇచ్చే అనుభవాలను మన ఆయుధాలుగా, ఆనందాలుగా మల్చుకోవాలని, అందర్నీ ఆహ్వానించాలని, జీవితాన్ని జీవించాలని ఆమె చెప్పారు. సంస్కృతి,సంప్రదాయాలులాగే ప్రతి ప్రాంతానికి ఆ ప్రాంతపు వంటలు,వంటలు ఉంటాయని, వాటిని 'విభిన్న రుచులను' స్వీకరించాలని ఆమె గొప్ప ఆరోగ్యసూత్రం చెప్పారు(పే111).లక్కరాజు నిర్మల వ్యక్తిత్వంలో దాగిన గొప్ప పాజిటివ్ భావాలను మరోసారి రుజువు చేసుకుని కాలపరీక్ష కు పెట్టి తన అనుభావాలను 'మా అమెరికా పర్యటన'అనే ఆమె తాజా విలువైన గ్రంథంలో వివరించారు.దీనిలో ప్రతి అక్షరమూ సత్యమై మెరుస్తుంది!!

# ఆర్చరీ ప్రీమియర్ లీగ్‌ని గ్రాండ్‌గా లాంచ్ చేసిన గ్లోబల్ స్టార్ రామ్ చరణ్

## - భారీ సంఖ్యలో హాజరైన అభిమానులు



జూబ్లీహిల్స్, మేజర్ న్యూస్‌బీ దసరా శుభ సందర్భంగా ఆర్చరీ ప్రీమియర్ లీగ్ (ఎపిఎల్)ను గ్లోబల్ స్టార్ రామ్ చరణ్ గ్రాండ్ గా లాంచ్ చేయడంతో న్యూఢిల్లీలోని రామ్లీలా మైదానంలో చారిత్రాత్మక క్రీడా వేడుక ప్రారంభమైంది. అద్భుతమైన ప్రారంభోత్సవాన్ని వీక్షించడానికి వేలాది మంది అభిమానులు తరలివచ్చారు. వేలాది మంది అభిమానుల మధ్య రామ్ చరణ్ చేసిన రావణ దహనం కార్యక్రమం ప్రేక్షకుల్లో ఉత్సాహం నింపింది. "మగధీర", "రంగస్థలం", ఆస్కార్ గెలిచిన "ఆర్‌ఆర్‌ఆర్ " లాంటి సినిమాలతో తనకంటూ ప్రత్యేక స్థానాన్ని సంపాదించుకున్న రామ్ చరణ్, ఈ వేదికపై తన ఆప్యాయ స్వభావంతో అందరి మనసును గెలుచుకున్నారు. ఈ సందర్భంగా రామ్ చరణ్ మాట్లాడుతూ.. భారతదేశంలోనే కాక ప్రపంచంలో తొలిసారి ఆర్చర్ల కోసం ప్రీమియర్ లీగ్ నిర్వహించడం ఆనందంగా వుంది. ప్రతి క్రీడాకారుడిని, ప్రతి ఆర్చర్‌ని మనం ప్రోత్సహించాలి. ఈ ఆటలో ఉన్న ఫోకస్, క్రమశిక్షణ, బలం నిజంగా అభినందనీయమైనవి. ఈ లీగ్ విజయానికి మనమందరం అండగా నిలవాలి. ఆరంభ వేడుకలో సాంస్కృతిక ప్రదర్శనలు, లీగ్ ఆంథమ్ ఆవిష్కరణ, జట్ల వాక్‌అవుట్లు, రామ్ చరణ్ నేతృత్వంలో జరిగిన రావణ దహనం ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. విజనరీ, ఆర్చరీ ప్రీమియర్ లీగ్ ఛైర్మన్ అనిల్ కామినేని ఈ కలను నిజం చేయడానికి ఆర్చరీ అసోసియేషన్ ఆఫ్ ఇండియా, వరల్డ్ ఆర్చరీ, వరల్డ్ ఆర్చరీ ఆసియా, భారత క్రీడా మంత్రిత్వ శాఖలను ఒకచోట చేర్చారు. అతని నాయకత్వంలో, %ూూూ% కేవలం ఒక క్రీడా లీగ్‌గా కాకుండా ప్రపంచ స్థాయి పోటీలను మిళితం చేసే సాంస్కృతిక వేడుకగా నిలుస్తోంది. యమునా స్పోర్ట్స్ కాంప్లెక్స్‌లో (అక్టోబర్ 2%-%12, 2025) లైట్ల మధ్య ఆరు ఫ్రాంచైజీ జట్లు, 36 మంది భారతదేశంలోని అత్యుత్తమ ఆర్చర్లు, 12 మంది అంతర్జాతీయ స్టార్లు తొలిసారిగా ఈ ఫార్మాట్‌లో పోటీ పడుతుండగా, %ూూూ% భారత క్రీడా రంగానికి కొత్త గుర్తింపుని ఇస్తూ, ఆర్చరీకి ఒక కొత్త దిశ చూపిస్తోంది.

# శంభీపూర్ క్రిష్ణకు దసరా శుభాకాంక్షల వెల్లువ



దుండిగల్ మేజర్ న్యూస్ : శంభీపూర్ క్రిష్ణకు దసరా శుభాకాంక్షలు వెల్లువెత్తయి. శనివారం కుత్బుల్లాపూర్ నియోజకవర్గం దుండిగల్ మున్సిపాలిటీ శంభీపూర్ లోని కార్యాలయంలో కుత్బుల్లాపూర్ నియోజకవర్గ బీఆర్‌ఎస్ నేత శంభీపూర్ క్రిష్ణని నియోజకవర్గానికి చెందిన ప్రజలు, కాలనీ సభ్యులు, నాయకులు, మహిళలు పలువురు కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దసరా నవరాత్రి వేడుకలను పురస్కరించుకుని దుర్గాదేవి అమ్మవారి ఆశీస్సులు ఎల్లప్పుడూ ప్రజలపై ఉంటుందని అన్నారు. ప్రజలు చేపట్టే ప్రతి పనిలో విజయం సాధించాలని ఆకాంక్షించారు.

# కూన శ్రీనివాస్ గౌడ్‌కి దసరా శుభాకాంక్షలు తెలిపిన ఆలయ కమిటీ సభ్యులు



జీడిమెట్ల మేజర్ న్యూస్ :కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలోని షాపూర్ నగర్ లో కేకేఎం ట్రస్ట్ ఛైర్మన్, శ్రీ శ్రీ నల్లగుట్ట లక్ష్మీనరసింహ స్వామి దేవస్థానం అడ్వై జర్ కూన శ్రీనివాస్ గౌడ్ ను శనివారం ఆలయ కమిటీ సభ్యులు కలిసి దసరా శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం ఆలయ కమిటీ సభ్యుల విజ్ఞప్తి మేరకు శ్రీ శ్రీ నల్లగుట్ట లక్ష్మీనరసింహ స్వామి దేవస్థానానికి భక్తుల నడక మార్గం కొరకు మెట్లు నిర్మిస్తానని కూన శ్రీనివాస్ గౌడ్ హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో శ్రీ నల్లగుట్ట లక్ష్మీనరసింహస్వామి దేవాలయ కమిటీ ఛైర్మన్ ఇంద్రసేన గుప్తా, ఆర్ యాదగిరి, ప్రధాన కార్యదర్శి ఎన్ శ్రీరాములు, ఉపాధ్యక్షులు ఈ సురేష్, కోశాధికారి ఎం నర్సిమ్మ రెడ్డి, కార్యదర్శి తదితరులు పాల్గొన్నారు.

# అమ్మ అనుగ్రహంతో వైభవంగా దసరా ఉత్సవాలు

## కొలన్ శ్రీనివాస్ రెడ్డి



నిజాంపేట్ మేజర్ న్యూస్ : అమ్మ అనుగ్రహంతో వైభవంగా దసరా ఉత్సవాలు ఎంతో వైభవంగా జరుపుకున్నామని కొలన్ శ్రీనివాస్ రెడ్డి అన్నారు. శనివారం నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ ప్రజలు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు కొలన్ శ్రీనివాస్ రెడ్డిని కలిసి శాలువాతో సత్కరించి పుష్పవృక్షం అందజేసి దసరా శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అమ్మవారి ఆశీస్సులతో దసరా ఉత్సవాలు ఎంతో ఘనంగా నిర్వహించుకున్నామని అన్నారు. ఆ తల్లి ఆశీస్సులు ఎల్లపుడు ప్రజలపై ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు కె ఎస్ ఆర్ అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# ఐక్యతకు నిదర్శనం 'అలయ్... బలయ్'

## కార్పొరేటర్ క్యానం రాజ్యలక్ష్మి



మల్కాజిగిరి, మేజర్ న్యూస్: ఐక్యతకు నిదర్శనం 'అలయ్...బలయ్' అని వినాయక్ నగర్ డివిజన్ కార్పొరేటర్ క్యానం రాజ్యలక్ష్మి అన్నారు. హర్యానా మాజీ గవర్నర్ బండారు దత్తాత్రేయ కుమార్తె విజయలక్ష్మి ఆధ్వర్యం లో నాంపల్లి ఎగ్జిబిషన్ గ్రౌండ్ లో నిర్వహిం చిన అలయ్....బలయ్ కార్యక్రమానికి కార్పొరేటర్ రాజ్యలక్ష్మి హజరైనారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ..మొట్ట మొదటిగా ఈ కార్యక్రమానికి హజరైన వారం దరికి 'దసరా పండుగ' శుభాకాంక్షలు తెలిపా రు. బీజేపీ సీనియర్ నేత, హర్యానా మాజీ గవర్నర్ బండారు దత్తాత్రేయ నేతృ త్వంలో నగరంలో గత 20 సంవత్సరాలుగా దసరా పండుగ సందర్భంగా అలయ్..బలయ్ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహిస్తున్నారని చెప్పా రు. అలయ్ బలయ్ కార్యక్రమానికి రెండు తెలుగు రాష్ట్రాల నుంచి అనేక మంది ప్రముఖులు హజరవుతుండటం అందరికీ తెలిసిన విషయమేనన్నారు. పార్టీలు వేరైనా అందరూ కలిసి మెలిసి ఉంటూ,పండుగలను అందరూ కలిసి మెలిసి జరుపుకోవాలనేది అలయ్ బలయ్ నిర్వహణ ముఖ్య ఉద్దేశ్య మని ఇందుకు ఇది అలయ్ బలయ్ ఒక వేదిక కావడం శుభసూచకమన్నారు.దత్తాత్రేయ పిలిస్తే అందరూ వస్తారని ఆయన అందరి వారని, అజాత శత్రువు అని కొనియాడారు. ఆయన ఆధ్వర్యంలో ప్రతి యేటా సంప్రదాయబద్దంగా ఘనంగా ఇంత పెద్ద ఎత్తున నిర్వహించిన ఈ కార్యక్రమంలో తాను పాల్గొనటం సంతోషంగా ఉందన్నారు. ఈ సందర్భంగా అలయ్ బలయ్ కార్యక్రమ నిర్వాహకులు దత్తాత్రేయ, విజయలక్ష్మికి, కార్పొరేటర్ క్యానం రాజ్యలక్ష్మి శుభాభినం దనలు తెలియజేశారు.

## నాంపల్లి మండల తహ సీల్దార్ మహ్మద్ నయీముద్దీన్‌ను సత్కరించి దసరా పండుగ శుభాకాంక్షలు తెలిపిన వర్కల సత్యనారాయణ



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్‌: దసరా పండుగను పురస్కరించుకుని తెలంగాణ నాల్గవ తరగతి ఉద్యోగుల సంఘం హైదరాబాద్ జిల్లా అధ్యక్షులు వర్కల సత్యనారాయణ ప్రత్యేకంగా జిల్లా సంఘం తరపున,నాంపల్లి మండల సిబ్బంది తరపున శనివారం నాంపల్లి మండల తహసిల్దార్ మహ్మద్ నయీముద్దీన్‌నుకల్సి శాలువాకప్పి ఘనంగా సత్కరించి, దసరా పండుగ శుభకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల సర్వేయర్ శేషుకుమార్,సీనియర్ అసిస్టెంట్ నరేష్,వి.ఆర్.ఓ.శివ,జూనియర్ అసిస్టెంట్లు ఆశోక్,శ్యామల, జ్యోతి,జి.పి.ఓ.శోభారాణి తదితరులు పాల్గొని, ఒకరినొకరు దసరా పండుగ శుభకాంక్షలు తెలుపుకున్నారు.

## ఎమ్మెల్యే అరెకపూడి గాంధీకి దసరా పండుగ శుభాకాంక్షలు తెలిపిన కార్పొరేటర్లు, ప్రజాప్రతినిధులు





శేరిలింగంపల్లి,మేజర్ న్యూస్ : దసరా పండుగ సందర్భంగా ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీని ఆయన నివాసంలో కార్పొరేటర్లు రాగం నాగేందర్ యాదవ్,ఉప్పలపాటి శ్రీకాంత్ లు పలువురు ప్రజా ప్రతినిధులు, సీనియర్ నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి దసరా పర్వదిన శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ లక్ష్మీనారాయణ గౌడ్, రఘునాథ్ రెడ్డి, నాయకులు మారబోయిన రాజు యాదవ్,జనార్దన్ రెడ్డి,అక్తర్, ప్రసాద్, చింతకింది రవి, కొండల్ రెడ్డి, నగేష్,ఓ వెంకటేష్ ,నరేందర్ బల్లా , బాబు తదితరులు పాల్గొన్నారు.

## అట్టహాసంగా చిన్నాయాదవ్ జన్మదిన వేడుక : హాజరైన ఎమ్మెల్యే మర్రిరాజశేఖర్ రెడ్డి



మల్కాజిగిరి, మేజర్ న్యూస్: బీఆర్ఎస్ మల్కాజిగిరి సీనియర్ నేత మండలి చిన్నా యాదవ్ జన్మదిన వేడుకలు ఆ పార్టీ నాయ కులు, కార్యకర్తల ఆనందోత్సాహాల నడుమ అట్టహాసంగా జరిగాయి. ఈ వేడుకకు మల్కాజిగి రి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి హజరై ఆయనకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఆయనతో పాటు మౌలాలికి చెందిన సీనియ ర్ నాయకులు మహ్మద్ ఉస్మాన్, వంశీ ముది రాజ్, సూర్యప్రకాశ్ తదితరులు హజరై చిన్నా యాదవ్ ను పూలబొకే, శాలువాతో సన్మానిం చారు. ఆయనకు కేక్ తినిపించి పుట్టిన రోజు శుభాకాం క్షలు తెలియజేశారు.



# ఘనంగా మనికొండలో అలాయ్ బలాయ్



మణికొండ, మేజర్ న్యూస్ (అక్టోబర్ 04) ః తెలంగాణ రాష్ట్ర రాజదాని హైదరాబాద్ నగర సంస్కృతికి అద్దం పట్టే ప్రపంచ ప్రఖాతి గాంచిన విజయ దశమి ఉత్సవాల తదనంతరం అలాయ్ బలాయ్ జరుపుకోవడం ఆనవాయితి. దీంట్లో భాగంగా మణికొండ మున్సిపల్‌లోని విఆర్4 సహయోగ్ చారిటబుల్ ట్రస్టు మేనేజింగ్ ట్రస్టి అందె లక్ష్మణ్‌రావు అద్వర్యంలో అల్కాపూర్ టౌన్‌షిప్ ప్రో. జయశంకర్ పార్కు నందు జమ్మి పూజా అనంతరం మాయా జ్వాల ప్రదర్శన, ధ్వన్యనుకరణ, కోలాటం ఆట పాటలతో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిధిగా రాజేంద్రనగర్ బిఆర్ఎస్ యువ నాయకులు పట్లోళ్ల కార్తిక్‌రెడ్డితో పాల్గొని సంబురాలను ప్రారం భించారు. ఈ కార్యక్రమంలో స్థానికులు, నాయకులుతో పాటు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా రంజిత్ రెడ్డి ఆలేఖ్య రెడ్డిల వివాహం



మల్కాజిగిరి, మేజర్ న్యూస్ : వైఆర్ టీవీ అధినేత, జర్నలిస్ట్ రంజిత్ రెడ్డి–ఆలేఖ్య రెడ్డిల వివాహం శనివారం నాగోల్ శుభం కన్వెన్షన్ లో ఘనంగా జరిగిందది. వీరి వివా హానికి తెలంగాణ ఉద్యమకారుడు, బీఆ ర్ఎస్ మౌలాలి డివిజన్ సీనియర్ నాయకు డు మహమ్మద్ ఉస్మాన్ హజరై నూతన వధూ వరులను ఆశీర్వదించారు. ఆయనతో పాటు సీనియర్ నాయకులు సయ్యద్ జూబేర్, రాజుగౌడ్ హజరై నూతన దంపతులకు శుభాకాంక్షలు తెలిపారు

### శ్రీ కామాక్షి బ్రాహ్మణ సంఘం, జాటా ట్రావెల్స్ సంయుక్తంగా బస్సు యాత్ర ప్రారంభం



నిజాంపేట్ మేజర్ న్యూస్ : స్థానిక నిజాంపేట్ లోని శ్రీ కామాక్షి బ్రాహ్మణ సంఘం, జాటా ట్రావెల్స్ సంయుక్తంగా రెండు రోజుల బస్సు యాత్రను ప్రారంభించారు. వరంగల్ భద్రకాళీ ఆలయం, భద్రా ద్రి శ్రీ సీతారామచ ంద్ర స్వామి ఆలయాల దర్శనం కొరకు 62 మంది భక్తులతో శనివారం బయలుదేరి వెళ్లారు. ఈ సందర్భంగా సంఘ అధ్యక్షులు ఎన్ వి ఎల్ నరసింహారావు మాట్లాడుతూ లాభాపేక్ష లేకుండా సేవా దృక్పధంతో శ్రీ కామాక్షి బ్రాహ్మణ సంఘం ఏర్పాటు చేసిందని, రాబోయే రోజులలో ఇటువంటి ధార్మిక యాత్రలు తమ సంఘం తరపున ఏర్పాటు చేస్తామని తెలిపారు. ఈ యాత్ర ప్రారంభోత్సవానికి విచ్చేసిన ముఖ్య అతిథులు ఏనుగుల శ్రీనివాస రెడ్డి, మాజీ ఉప సర్పంచ్, నిజాంపేట్ వారికి స్వాగతం పలుకుతూ, ప్రముఖ పారిశ్రామిక వేత్త జి ఆర్ కె మూర్తి, ఈ విధమైన యాత్రలు, ఆధ్యాత్మిక పురోభివృద్ధి కలగడానికి, సభ్యులందరి మధ్య మరింత ఐఖ్యత పెంపొందడానికి దోహదపడగలవని అన్నారు. ఈ కార్యక్రమంలో సంఘం ప్రతినిధులు రామవరపు సుధాకర్, రాళ్ళపల్లి కరుణాకర్, కులకర్ణి రాఘవేంద్ర రావు, మారేపల్లి భువనేశ్వరి, ఎన్ ఆర్ ఎల్ కళ్యాణి, అచ్యుతకుమారి, జయశ్రీ, ఛాయాదేవి, తూమరాడ గాయత్రి పాల్గొన్నారు.

**IN THE COURT OF THE HON'BLE II SENIOR CIVIL JUDGE MEDCHAL MALKAJGIRI DISTRICT AT: KUSHAIGUDA**
**O.S.No. 657 of 2025**

**Between:**

Smt. VuJhini Chandrakala, W/o Late Vujhini Vinod Kumar, aged about 54 years, Occ: House wife. 2. Vujhini Mounica, D/o Late Vujhini Vinod Kumar, aged about 30 years, Occ: Private Job. 3. Vujhini Nihal S/o Vujhini Vinod Kumar, aged about 28 years, Occ: Private Job.
All R/o H.No. 3-12-117/115, P.S. Colony, (Pasam Sattaiah Colony, Ganesh Nagar, Ramanthapur, Uppal Mandal, Medchal-Malkajgiri District

**...Plaintiffs**

**AND**

1. The Tahsildar, Uppal Mandal. Medchal -Malkajgiri District At uppal.

**...Defendants**

**2. All concerned**

**PUBLIC NOTICE**

Whereas the above named plaintiffs have filed above suit for declaration to declare the plaintiffs as Legal Heirs of Late Vujhini Vinod Kumar Kumar Reddy, who died on : 28-10-2024. in respect of the suit schedule property i.e., All that part and parcel residential house H. No. 3-12-117/115, constructed on plot No.115. Admeasuring 150 sq. yards or 125.4 sq.Mtrs, in Survey No. 9/1, situated at P.S. Colony, (Pasam Sattaiah Colony) Ganesh Nagar, Ramanthapur, Uppal Mandal, under GHMC uppal circle, Medchal-Malkajgiri District and bounded by North: Plot No. 114, South: Plot No. 116, East: Plot No. 118, West: 20" Wide Road and the matter is posted for any claims or objections from any concerned. Hence if any persons is/are having any claims or objections they may be appear before this Hon'ble court on 23-10-2025 at 10.30 AM either in person are through on advocate duly insructed by you, with all relevant documents, failing which the matter will be decided on merits in ex-parte

//By order of the court //

**AJAY KUMAR AKULA,** Advocate,
Flat No. 101, Y.P.O. Apartments, Road No. 3 Sri Venkateswara Colony, Saroornagar, R.R. District-500035.
Ph: 9848381800

**IN THE COURT OF THE 2nd ADDITIONAL JUNIOR CIVIL JUDGE MEDCHAL-MALKAJGIRI DISTRICTAT: L.B. NAGAR**
**O.S. No. 1044 Of 2025**

**Between:**

Induri Raja Gangaiah

...Plaintiff

AND

Thasildar & All concerned

...Defendants

To,
All concerned

Please take notice that the above named plaintiffs were filed the above suit for declaration of legal heirs against defendant and all concerned and this for all concerned before this Hon'ble court, and the same is posted to 6-10-2025, if any person or persons having any objection for the above said case are hereby requested to appear in person or by pleader before this Hon'ble court on 6-10-2025 at 10-30 a.m. failing which the matter will be decided in your absence and decreed exparte.

// BY THE ORDER OF THE COURT//

**G. SUDARSHAN**
Advocate
H. No. 10--149/2/3, PVN Colony, Malkajgiri, Hyderabad - 47.
Cell: 9848487222

# మల్లన్న దేవాలయంలో సామూహిక చండీ హోమం

## కాంగ్రెస్ ప్రభుత్వం మహిళల బలోపేతానికి పెద్ద పీట వేస్తుంది : కంజర్ల విజయలక్ష్మీ యాదవ్





ఎర్రగడ్డ.మేజర్‌న్యూస్.. పాదయాత్ర ద్వార ఆనాడు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలుసుకున్న ప్రజల కష్టాలు నేడు ఒక్కొక్కటిగా దూరమవుతున్నాయి ముఖ్యంగా తెలంగాణ ఆడపడుచులు అన్ని రంగాల్లో రాణించాలని వారి బలోపేతానికి కాంగ్రెస్ ప్రభుత్వం పెద్ద పీట వేస్తుందని ఆ పార్టీ నాయకురాలు కంజర్ల విజయలక్ష్మీ పేర్కొన్నారు. విజయలక్ష్మీ నేతృత్వంలో బోరబండ డివిజన్ పరిధిలో గల మల్లన్న దేవాలయంలో శుక్రవారం సామూహిక చండీ హోమం కార్యక్రమం నిర్వహించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ విజయదశమి సందర్భంగా యాదవ కుటుంబ సభ్యులు ఛండీ హోమంలో పాలుపంచుకోవాలన్న తలంపుతో ఈ పూజా కార్యక్రమం నిర్వహించడం జరిగింది. అన్ని వర్గాల ప్రజలతో పాటు యాదవ సమాజం సుఖసంతోషాలతో ఉండే విధంగా దీవించాలని ఆ అమ్మవారిని వేడుకునట్లు విజయలక్ష్మీ తెలిపారు. అనంతరం ఉచిత ప్రయాణం చేస్తున్న మహిళల సమస్యలను తెలుసుకుంటు విజయలక్ష్మీ కొంత దూరం బస్సులో ప్రాయాణం చేశారు. ఈ కార్యక్రమంలో పలువురు బోరబండ యాదవ కమిటీ సభ్యులు, కాంగ్రెస్ పార్టీ నేతలు పాల్గొన్నారు.

### ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డికి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపిన మాజీ కార్పొరేటర్ ముద్రబోయిన శ్రీనివాసరావు



కర్మన్ ఘాట్, మేజర్ న్యూస్ :ఇబ్రహీంపట్నం నియోజకవర్గ శాసనసభ్యులు మల్ రెడ్డి రంగారెడ్డి జన్మదిన సందర్భంగా లింగోజిగూడ మాజీ కార్పొరేటర్ ముద్ర బోయిన శ్రీనివాసరావు ఆధ్వర్యంలో శాలువాతో సత్కరించి కేక్ కట్ చేయించి టపాసులు కాల్చి ఘనంగా జన్మదిన వేడుకలు నిర్వహించారు. అనంతరం శాసనసభ్యులు మల్ రెడ్డి రంగారెడ్డి మాట్లాడుతూ నాకు జన్మదిన శు భాకాంక్షలు తెలియజేసిన వారందరికీ ధన్యవాదాలు మరి దసరా పండుగ శు భాకాంక్షలు తెలిపారు. రాష్ట్ర ప్రజలందరూ సుఖ సంతోషాలతో సుభిక్షంగా ఉండాలని, రైతులు అమ్మవారి దయతో పంట పొలాలు మంచిగా పండి అమ్మ వారి దీవెనలతో సంతోషంగా ఉండాలని కోరారు.నియోజకవర్గ ప్రజలందరికీ అమ్మవారి కృప ఉండాలని మనసారా కోరుకుంటున్నట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో చంపాపేట్ డివిజన్ సీనియర్ కాంగ్రెస్ నాయకులు గోపాల్ ముదిరాజ్, శ్రావణ్ కుమార్ గుప్తా, పవన్ ,మల్లికార్జున్, సత్యనారాయణ గౌడ్ ,శివా యాదవ్, ప్రవీణ్ ,బాలాజీ ,శ్రీను ,సురేందర్ ,కొండల్, పరమేష్, బాలరాజు ,అనంత రాములు, ఈశ్వర్ ,రామకృష్ణారెడ్డి ,హామీద్, శ్రావణ్, విజయలక్ష్మి ,గోకుల్ సరోజ, అనసూయ తదితరులు పాల్గొన్నారు.

## గాయత్రినగర్ బ్యాంక్ కాలనీలో ఎవల్యూషన్ క్లబ్ జిమ్ ప్రారంభం





వనస్థలిపురం,మేజర్‌న్యూస్ఃబిఎన్‌రెడ్డినగర్ డివిజన్ పరిధిలోని గాయత్రినగ ర్ బ్యాంక్ కాలనీలో నూతనంగా ఏర్పాటు చేసిన ఎవల్యూషన్ క్లబ్ జిమ్ ప్రారంభమయింది. రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ కమిటి వైస్ ప్రసిడెంట్ షేక్ రియాజ్, రంగారెడ్డి ఎన్‌హెచ్‌ఆర్‌సి అధ్యక్షుడు అఖిలేష్ వర్మల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన జిమ్ ప్రారంభోత్సవ కార్యక్రమానికి స్థానిక కార్పోరేటర్ మొద్దు లచ్చిరెడ్డి, టి. పిసిసి మీడియా, కమ్యూనికేషన్ చైర్మన్ సామ రామ్మోహన్‌రెడ్డి, టి. పిసిసి అధికార ప్రతినిది జక్కిడి ప్రజభాకర్‌రెడ్డి, సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు బద్దుల వెంకటేష్‌యాదవ్‌లు హాజరై జిమ్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ యువత ఆరోగ్యంపై దృష్టి పెట్టాలని, వ్యాయామం ద్వారా శారీరకంగా, మానసికంగా ఆరోగ్యంగా ఉండాలన్నారు. నిపుణులైన శిక్షకుల ద్వారా వ్యాయామం చేసి ఆరోగ్యాన్ని పరిరక్షించుకోవాలని సూచించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు రమేష్ తదితరులు ప్రారంభం.

# అమెరికాలో తెలుగు విద్యార్థి మృతి

## టీచర్స్ కాలనీలో బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించిన హరీష్‌రావు, దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి



వనస్థలిపురం,మేజర్‌న్యూస్ఃఉన్నత చదువుల కోసం అమెరికా వెళ్లిన తెలుగు విధ్యార్థి గుర్తు తెలియని దుండగుల కాల్పుల్లో మృతి చెందారు. బిఎన్‌రెడ్డినగర్ డివిజన్ టీచర్స్ కాలనీ లో నివాసముంటున్న పోలే చంద్రశేఖర్ రేండు సంవత్సరాల క్రితం ఉన్నత చదువుల కోసం అమెరికాలోని డల్లాస్ కు వెళ్లాడు. రెండు రోజులక్రితం రాత్రి గుర్తు తెలియని వ్యక్తులు చంద్రశేఖర్‌ను కాల్చి చంపారు. విషయం తెలుసుకున్న మాజీ మంత్రి వర్యులు హరీష్‌రావు, ఎల్బీనగర్ శాసనసభ్యులు దేవిరెడ్డి సుధీర్‌రెడ్డిలు టీచర్స్ కాలనీలో నివాసముంటున్న చంద్రశేఖర్ కుటుంబ సభ్యులను పరామర్శించారు. వీలైనంత త్వరలో మృతదేహాన్ని తీసుకువచ్చేందుకు కృషి చేస్తామన్నారు. పరామర్శించిన వారిలో వనస్థలిపురం డివిజన్ మాజీ కార్పోరేటర్ జిట్టా రాజశేఖర్‌రెడ్డి తదితరులు ఉన్నారు.

### అభివృద్ధి పనులకు శంకుస్థాపన : మంత్రి పొన్నం ప్రభాకర్




జూబ్లీహిల్స్, మేజర్ న్యూస్: జూబ్లీహిల్స్ నియోజకవర్గం యూసఫ్ గూడ డివిజన్ లో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన కార్యక్రమం లో మంత్రి పొన్నం ప్రభాకర్ పాల్గొన్నారు. జూబ్లిహిల్స్ నియోజకవర్గంలోని యూసఫ్ గూడ డివిజన్ గణపతి కాంప్లెక్స్, సాయి మనోహర్ అపార్ట్మెంట్ 7కోట్ల 17 లక్షల వ్యయంతో సీసీ రోడ్లు కమ్యూనిటీ హాల్ %ం% సేవరేజ్ నిర్మాణా పనులకు మంత్రి పొన్నం ప్రభాకర్ శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమం లో డిప్యూటీ మేయర్ మోతే శ్రీలత రెడ్డి, చైర్మన్లు శివసేన రెడ్డి, గుత్త అమీత్ రెడ్డి, వెంకట్ రామ్ రెడ్డి, కాంగ్రెస్ నాయకులు, జూబ్లీహిల్స్ కంటెస్టెడ్ ఎంఎల్ఏ నవీవ్ యాదవ్, అజారుద్దీన్ తదితర నాయకులు పాల్గొన్నారు

## నామాల కృష్ణకు ఘనంగా జన్మదిన వేడుకలు

### సీనియర్ సిటిజన్ వాకింగ్ గ్రూప్ ఆధ్వర్యంలో బర్త్ డే విషెస్





హైదరాబాద్ మేజర్ న్యూస్ (సిటీ ప్రతినిధి) : అంబర్పేట్ సీనియర్ సిటిజన్ వాకింగ్ గ్రూప్ ఆధ్వర్యంలో నామాల కృష్ణ పుట్టినరోజును మిత్రులందరు కలిసి తన స్వగృహంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మిత్రులందరు కలిసి శాలువా తో సన్మానం చేసి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. అలైబాలై తీసుకుంటూ మిఠాయిలు పంచుకున్నారు . అనంతరం కృష్ణ మాట్లాడుతూ.. తన పుట్టినరోజును గుర్తుపెట్టుకుని కుటుంబ సభ్యుల మధ్య జరిపినందుకు ఆనందం వ్యక్తం చేశారు. పుట్టినరోజుకు హాజరై తనకు శుభాకాంక్షలు తెలిపిన మిత్రులందరికి పేరుపేరునా ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమానికి పయ్యావుల సత్తయ్య మెరుగు మనోహర్ యాదవ్ గంగాధర్ గడ్డమీది సత్యనారాయణ ,కొండ హంశారామ్ కనకటి మల్లేష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు



వెస్ట్ జోన్ ట్రాఫిక్ పరిధిలోని జూబ్లీహిల్స్..బంజారా హిల్స్ ప్రాంతాల్లో స్పెషల్ డ్రైవ్ నిర్వహించారు. వాహనాలకు నెంబర్ ప్లేట్..లేకపోవడం, హెల్మెట్ లేకపోవడం..రాంగ్ రూట్ డ్రైవింగ్ తదితర ఉల్లంఘనల మీద కొరడా ఝులిపించారు. కార్యక్రమం లో పాల్గొన్ని పరిశీలించిన ట్రాఫిక్ డీసీపీ రాహుల్ హెగ్డే. ఎసిపి హరిప్రసాద్ తదితరులు.

**మేజర్ న్యూస్/ జూబ్లీహిల్స్**

# నొప్పిని మరిపించే ఎక్స్‌ఆర్ టెక్నాలజీ!

● గచ్చిబౌలి కిమ్స్ ఆస్పత్రిలో తొలిసారి ఆవిష్కరణ ● ఘనంగా పెయిన్ స్కేప్ 2025 సదస్సు నిర్వహణ ● రోగులకు వరంలా మారుతున్న ఆధునిక టెక్నాలజీ ● వైద్య నిపుణుల వెల్లడి



హైదరాబాద్, మేజర్ న్యూస్ ప్రతినిధి: చిన్నపిల్లల నుంచి పెద్దవాళ్ల వరకు పలు సందర్భాల్లో నొప్పి తీవ్రంగా వేధిస్తుంది. అది మామూలు ఇంజెక్షన్ నొప్పి కావచ్చు, ఏదైనా శస్త్రచికిత్స చేయడం వల్ల కలిగే నొప్పి కావచ్చు, లేదా క్యాన్సర్ చికిత్సల్లో భాగంగా చేసే కీమోథెరపీ, కిడ్నీ సమస్యలకు చేసే డయాలసిస్.. ఇలా వేటి వల్ల అయినా విపరీతమైన నొప్పి వస్తుంటుంది. దానివల్ల అసలు చికిత్సలను చేయించుకోవడానికి కూడా కొంతమంది విముఖత చూపుతారు. ఇలాంటి అన్నిరకాల నొప్పులను మర్చిపోయేలా చేసేందుకు గచ్చిబౌలి కిమ్స్ ఆస్పత్రిలో ఎక్స్‌ఆర్ అనే సరికొత్త టెక్నాలజీని శనివారం ఆవిష్కరించారు. ఆస్పత్రిలో నిర్వహించిన పెయిన్ స్కేప్ 2025 సదస్సు సందర్భంగా కిమ్స్ ఆస్పత్రుల ఛైర్మన్, మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ బొల్లినేని భాస్కరరావు చేతుల మీదుగా హైదరాబాద్ గచ్చిబౌలి కిమ్స్ హాస్పిటల్స్ లో దీన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా డాక్టర్ భాస్కరరావు మాట్లాడుతూ, “కొన్ని శస్త్రచికిత్సల వల్ల దీర్ఘకాలం కొన్నిసార్లు కండరాల నొప్పి వస్తుంది. క్యాన్సర్ వల్ల, దాని చికిత్స వల్ల, నరాల్లోను, మెడ, తల నొప్పి లాంటివి చాలాసార్లు వేధిస్తుంటాయి. చివరకు గర్భిణులు సాధారణ ప్రసవానికి వెళ్లినప్పుడు వారికి వచ్చే నొప్పులు భరించడం చాలా కష్టం. ఇలాంటి అన్నింటికీ అత్యంత సమర్థమైన పరిష్కారంగా ఈ ఎక్స్‌ఆర్ టెక్నాలజీ ఉపయోగపడుతుంది. ఇలాంటి అత్యాధునిక టెక్నాలజీలను అందిపుచ్చుకుని, రోగులకు తగిన సేవలు అందిస్తున్నందుకు మా వైద్యనిపుణులందరినీ అభినందిస్తున్నాను. ఆధునిక టెక్నాలజీని ఎప్పటికప్పుడు రోగులకు చేరువ చేయడంలో కిమ్స్ ఆస్పత్రి ఎప్పుడూ ముందే ఉంటుందని చెప్పారు .ప్యాట్రన్‌గా వ్యవహరించిన గచ్చిబౌలి కిమ్స్ ఆస్పత్రి అసోసియేట్ మెడికల్ డైరెక్టర్, ఎమర్జెన్సీ మెడిసిన్ విభాగం సీనియర్ కన్సల్టెంట్ డాక్టర్ అంకిత ఆర్.చావ్లా మాట్లాడుతూ, “తెలుగు రాష్ట్రాల్లో చాలామంది వైద్యుల వద్దకు వచ్చే రోగులు దీర్ఘకాల నొప్పులతో ఇబ్బంది పడుతుంటారు. చిన్నపిల్లలకు కాన్యులా పెట్టాలంటే నొప్పి వల్ల వాళ్లు తమకు తెలియకుండానే చేతులు పక్కకు లాగేస్తుంటారు. అప్పుడు కాన్యులా పెట్టడం చాలా ఇబ్బంది అవుతుంది. పెద్దవాళ్లు కూడా కొంతమంది తీవ్రమైన నొప్పి కారణంగా కొన్నిరకాల చికిత్సలు చేయించుకోవడానికి విముఖత చూపుతారు .గచ్చిబౌలి కన్సల్టెంట్ పెయిన్ మెడిసిన్ డా. రణధీర్ అన్నారం మాట్లాడుతూ వర్చువల్ రియాలిటీ (వీఆర్), ఆగ్మెంటెడ్ రియాలిటీ (ఏఆర్)ల కలయిక లాంటిది. డయాలసిస్ చేయించుకునే రోగులకు కూడా నొప్పి తీవ్రంగా ఉంటుంది. ఆ ఇబ్బంది లేకుండా వారికి ఎక్స్‌ఆర్ హెడ్ సెట్ తగిలిస్తే వారికి ఇష్టమైన పని చేస్తున్నట్లు కనిపిస్తుంది. వారికి మానసికంగా కూడా అలాగే అనిపించడం ఇందులోని ప్రత్యేకత. దానివల్ల వాళ్ల దృష్టి దానికిమీదకు మరలిపోతుంది. తద్వారా వాళ్లు నొప్పి విషయం మర్చిపోతారు. సాధారణంగా నొప్పి అనేది మెదడుకు తెలిసే ఒక రకమైన లక్షణం. మెదడు వేరే పనిలో పడిపోతే సహజంగానే ఈ నొప్పి తెలియదు. ఇది అందరికీ అందుబాటులో ఉండే అత్యంత సులభమైన పద్ధతి. ఇలాంటి టెక్నాలజీని ప్రవేశపెట్టడానికి మాకు ఎంతగానో సహకరించిన కిమ్స్ ఆస్పత్రుల సీఎండీ డాక్టర్ భాస్కరరావు, సీఈఓ డాక్టర్ అభినయ్ తదితరులకు కృతజ్ఞతలు. ఈ తరహా టెక్నాలజీని అందరూ అందిపుచ్చుకుంటే ఊళ్లలో కూడా చికిత్సలు సులభతరం అవుతాయి. ముఖ్యంగా క్యాన్సర్‌ను నయం చేయడానికి చేసే కీమోథెరపీ వల్ల వచ్చే నొప్పి నివారణకు ఒక్కోసారి మార్ఫిన్ లాంటి మందులు కూడా పెద్ద మోతాదులో ఇవ్వాల్సి వస్తుంది. అలాంటివి ఇకపై అవసరం ఉండవని డాక్టర్ అంకిత ఆర్. చావ్లా తెలిపారు. ఈ సదస్సులో కిమ్స్ ఆస్పత్రి మెడికల్ ఎడ్యుకేషన్, ఎకడమిక్స్ డైరెక్టర్ డాక్టర్ మణిమాలా రావు, గచ్చిబౌలి కిమ్స్ ఆస్పత్రి క్లస్టర్ హెడ్ కిషోర్ రెడ్డి, పెయిన్, పాలియేటివ్ మెడిసిన్ కన్సల్టెంట్ డాక్టర్ రణధీర్ కె. అన్నారం, నిమ్స్ ఆస్పత్రి డైరెక్టర్ డాక్టర్ బీరప్ప, న్యూఢిల్లీలోని సర్ గంగారాం ఆస్పత్రికి చెందిన పెయిన్ రిలీఫ్ యూనిట్ డైరెక్టర్, పెయిన్ మెడిసిన్ ఆద్యుడు డాక్టర్ ప్రదీప్ జైన్, డాక్టర్ మురళీధర్ జోషి తదితరులు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. సైంటిఫిక్ ఛైర్మన్‌గా నిమ్స్ ఆస్పత్రి ఎనస్థీషియాలజీ విభాగం అదనపు డైరెక్టర్ డాక్టర్ అఖ్య కుమార్ కర్, ప్రోగ్రాం కోఆర్డినేటర్‌గా గచ్చిబౌలి కిమ్స్ ఆస్పత్రి ఫిజికల్ మెడిసిన్, రీహాబిలిటేషన్ సీనియర్ కన్సల్టెంట్ డాక్టర్ ఎం.సుప్రజ తదితరులు హాజరయ్యారు. అమెరికా నుంచి, నగరంలోని ప్రముఖ ఆస్పత్రుల నుంచి పలు విభాగాలకు చెందిన వైద్య ప్రముఖులు ఫ్యాకల్టీగా హాజరై.. తెలుగు రాష్ట్రాలకు చెందిన పలువురు వైద్యులకు నొప్పి నివారణ పద్ధతులు, వాటి ప్రాధాన్యం గురించి చెప్పారు.

## గత పదేండ్ల బిఆర్ఎస్ అస్తవ్యస్త పాలన తోటే దురదృష్టకర సంఘటనలు : కార్పొరేటర్ ధర్పల్లి



కర్మన్ ఘాట్ ,మేజర్ న్యూస్ : సరూర్నగర్ చెరువు వద్ద దుర్గామాత నిమజ్జనం సందర్భంగా క్రేన్ తిరగబడిన సంఘటన తెలిసిందే. శనివారం జిహెచ్ఎంసి ఫ్లోర్ లీడర్, లింగోజిగూడ డివిజన్ కార్పొరేటర్ ధర్పల్లి రాజశేఖర్ రెడ్డి ప్రత్యక్షంగా సంఘటన స్థలానికి చేరుకొని బండ్‌ను పరిశీలించారు.ప్రజా ప్రభుత్వ ఆదేశాల మేరకు అధికారులు దీనిపై సమగ్రంగా పరిశీలించి, సుమారు 6 కోట్ల రూపాయల నిధులు మంజూరు చేశారు. త్వరలోనే పనులు ప్రారంభించి, పూర్తి చేస్తామని తెలిపారు.పనులు వేగంగా ప్రారంభం కావడానికి సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత 10 సంవత్సరాల బీఆర్ఎస్ ప్రభుత్వ అస్తవ్యస్త పాలనతో కొనసాగిన నిర్లక్ష్య వైఖరి వలన సరూర్నగర్ చెరువు కట్ట వద్ద ఉన్న లేక్ వ్యూ బండ్ కుంగిందన్నారు. ఆ పార్టీ నాయకులు బండ్‌కి కనీస శ్రద్ధ చూపకపోవడం వలననే నిమజ్జన సమయాల్లోనే బండ్ కూలిపోవడం దురదృష్టకరమైన విషయమని పేర్కొన్నారు.

# ఆకట్టుకున్న భరతనాట్య నృత్య ప్రదర్శన





మాదాపూర్,మేజర్ న్యూస్ : మాదాపూర్ శిల్పారామం లో శనివారం సాయంత్రం హంపి థియేటర్ లో కళాకారులు ప్రదర్శించిన కూచిపూడి నృత్య ప్రదర్శనలు ఎంతగానో అలరించాయి.బెంగళూరు నుండి విచ్చేసిన భరతనాట్యం గురువును రాగిణి ఇయర్, రక్షిత రఘునాధన్ గారి శిష్య బృందం అమ్రితా, అనన్య, వైశిష్ట్య అనన్య అనూప్ శతాక్షి , అనివార్ధి, నక్షత్ర లు తమ ప్రదర్శనలో మల్లారి, తోదయమంగళం, పుష్పాంజలి, అలరిపు, నటేశ కౌతం,రామనవరస, సాధించిన,అలరులు కురియగా, శ్రీ సరస్వతి,భో శంభో, దశావతారం, తిల్లాన అంశాలు ప్రదర్శించి అలరించారు.

## అశ్రయ్ ఆకృతికి ప్రతిష్టాత్మక మహాత్మా అవార్డు 2025




జూబ్లీహిల్స్, మేజర్ న్యూస్: మహాత్మా ఫౌండేషన్ ఆధ్వర్యంలో, ఆదిత్య బిర్లా గ్రూప్ మద్దతుతో అందించే ప్రతిష్టాత్మక మహాత్మా అవార్డు సమాజంలో గాంధేయ విలువలుసేవ, సమానత్వం, కరుణను ఆచరణలో చూపుతున్న వ్యక్తులు, సంస్థలకు ఇస్తారు. ఈ ఏడాది సోషల్ గుడ్ అండ్ ఇంపాక్ట్ %–% నాన్‌ప్రాఫిట్ ఆర్గనైజేషన్ కేటగిరీలో అశ్రయ్ ఆకృతి ఈ గౌరవాన్ని అందుకుంది. సమానత్వం, అవకాశాలు, గౌరవం ప్రతి ఒక్కరికీ చెందాలన్న ధ్యేయంతో అశ్రయ్ ఆకృతి చేస్తున్న కృషికి ఇది ఒక గుర్తింపు మాత్రమే కాకుండా, మరింత ముందుకు నడిపించే ప్రేరణగా నిలిచింది. అశ్రయ్ ఆకృతి విద్య, ఆరోగ్యం, నైపుణ్యాభివృద్ధి రంగాల్లో చేపట్టిన మార్గదర్శక కార్యక్రమాల ద్వారా వేలాది పిల్లలు, యువకులు, మహిళల జీవితాలను వెలుగులోకి తెచ్చింది. ప్రతి కార్యక్రమం ఒక ఆశాకిరణంలా నిలిచి, అర్హులైన ప్రతి ఒక్కరికీ ముందుకు వెళ్లే అవకాశాలు కల్పిస్తోంది. ఒక చిన్నారి మొదటి శబ్దం విన్నప్పుడు, ఒక వికలాంగ యువకుడు నేర్చుకునే ధైర్యం పొందినప్పుడు, లేదా ఒక కుటుంబం నిరాశలో ఆశ కనుగొన్నప్పుడు అక్కడే మార్పు మొదలవుతుంది. ఈ అవార్డు ఆ పిల్లలు, యువత, కుటుంబాలకు చెందుతుంది. నిజమైన ఇన్‌క్లూజన్ అనేది దానం కాదు, అది న్యాయం అని అశ్రయ్ ఆకృతి మేనేజింగ్ డైరెక్టర్ డి.పి.కె. బాబు అన్నారు.

## ఘనంగా అమ్మవారి ఊరేగింపు.. ప్రత్యేక పూజలో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రవి ప్రసాద్ గౌడ్



సీతాఫలమండి, మేజర్ న్యూస్: మాత నవరాత్రి ఉత్సవాలు పూర్తి చేసుకొని శనివారం రోజున నిమజ్జనానికి బయలుదేరిన దుర్గామాతల మండపాల వద్ద అమ్మవారి వాహనాలకు బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రవి ప్రసాద్ గౌడ్. పార్సిగుట్ట – న్యూ అశోక్ నగర్, సంజీవపురం లలో పూజలు చేసిన వాహనాలు నిమజ్జనానికి బయలుదేరడం సంతోషమని రవి ప్రసాద్ గౌడ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో బాలకృష్ణ గౌడ్, పురుషోత్తం, శేఖర్ చారి, డప్పు మల్లికార్జున్, ఓములు, దీపక్, మార్టిన్, మోహన్ రావు తదితర బస్తీ ప్రముఖులు పాల్గొన్నారు.

## కేఎల్ యూనివర్సిటీకి గ్లోబల్ గౌరవం టాప్ 2 శాతం శాస్త్రవేత్తల జాబితాలో 20 మంది అధ్యాపకులు



ఖైరతాబాద్ మేజర్ న్యూస్ : అమెరికాలోని స్టాన్‌ఫోర్డ్ యూనివర్సిటీ, ఎల్సెవియర్ సంయుక్తంగా విడుదల చేసిన ప్రపంచ టాప్ 2 శాతం శాస్త్రవేత్తల జాబితాలో విజయవాడ, హైదరాబాద్ క్యాంపస్‌లకు చెందిన కేఎల్ డీమ్డ్ టు బి యూనివర్సిటీ 20 మంది ప్రొఫెసర్లు చోటు దక్కించుకున్నారు. అంతర్జాతీయ ఉల్లేఖన ప్రమాణాలను పరిగణనలోకి తీసుకుని రూపొందించిన ఈ జాబితాలో ఎలక్ట్రానిక్స్, కంప్యూటర్ సైన్స్, మెకానికల్, బయోటెక్నాలజీ, ఫిజిక్స్, మ్యాథమెటిక్స్ విభాగాల ప్రొఫెసర్లు నిలిచారు. యాంటెన్నాలు, కమ్యూనికేషన్ సిస్టమ్స్, సిగ్నల్ ప్రాసెసింగ్, మాన్యుఫాక్చరింగ్, మెటీరియల్స్ ఇంజనీరింగ్, మాలిక్యులర్ బయాలజీ, అప్లైడ్ బయోటెక్నాలజీ, గణిత శాస్త్ర రంగాల్లో చేసిన ఆధునిక పరిశోధనలు వీరికి గ్లోబల్ గుర్తింపునందించాయి. ఈ సందర్భంగా యూనివర్సిటీ ఛాన్సలర్ ఎర్. కొణేరూ సత్యనారాయణ మాట్లాడుతూ %–% “ప్రపంచ టాప్ 2% జాబితాలో 20 మంది ప్రొఫెసర్లు చోటు దక్కించుకోవడం మనకెంతో గౌరవకరం. ఇది రీసెర్చ్, ఇన్నోవేషన్, అకడమిక్ ఎక్సలెన్స్ రంగాల్లో మన పెరుగుతున్న ప్రభావానికి నిదర్శనం. వీరి విజయాలు భవిష్యత్ పరిశోధకులకు ప్రేరణగా నిలుస్తాయి” అన్నారు. ప్రతి ఏడాది రెండు జాబితాలు విడుదల చేసే ఈ ర్యాంకింగ్స్‌లో 2025 ఎడిషన్ (ఆగస్టు 1 వరకు డేటా ఆధారంగా) ప్రపంచవ్యాప్తంగా 3.71 లక్షల కంటే ఎక్కువ మంది శాస్త్రవేత్తలు ప్రొఫైల్ చేయబడ్డారు.

## పార్టీల కష్ట కాలంలో కొందరై భుజాలమీద మోస్తే

# అధికారాలు వచ్చాకా అనువించేదిమరి కొందరా?

▶▶ కార్యకర్తల అనుమానాలు.

▶▶ చేసిన పనికి న్యాయం లభించేనా?


కాం(గ్రెస్ పారీటమాజి అధ్యక్షుడు యు.రవిందర్


బిఆర్‌యస్ పార్టీమాజీ అధ్యక్షుడు సురేశ్


భాజాపాపార్టీ మాజీ అధుడు మల్లేశ్‌యాదవ్,)

మర్పల్లి మేజర్‌న్యూస్ మర్పల్లి (అక్టోబర్04)పార్టీలు అధికారాలు లేక,కష్టకాలంలో,పార్టీ ని తమ భుజాలపై మోస్తూ పార్టీ బాగోగుల గురించి ఆహర్నిశలు కృషి చేసి,పార్టీ భలోపేతానికి కష్టించిన పార్టీలు అధికారాలు పొందిన తర్వాత వారికి పదవుల నుండి తప్పించి వారికి నిరాశ నిస్పృహలకు గురిచేయడం ఎంత వరకు న్యామనీ కొందరు పార్టీ కార్యకర్తలు తమ తమ అభి(ప్రాయాలను వ్యక్తపరుస్తూన్నారు.
మర్పల్లి మండలంలో (ప్రధాన పార్టీలు మూడు పోటా పోటిగా కొనసాగగా,రెండు పార్టీలు మాత్రం మండల స్ధానిక సంస్థలలో తమ ఉనికిని చాటుకుంటు వస్తూన్నారు.కాం(గ్రెస్,బిఆర్‌యస్ పార్టీలు లోకల్ బాడి ఎన్నికలలో తమ తమ ఉనికిని చాటుకున్నారు.గతపది సంవత్సరాలుగా ఏకదాటిగా బిఆర్‌యస్ పార్టీ అధికారం పొందడంతో అటు,కాం(గ్రెస్,కాని,ఇటు బిజేపి కాని అధికారం లేకున్నా స్ధానిక సంస్థలు సైతం బిఆర్‌యస్ కైవసం చేసుకున్న తమ పార్టీల సిదాంతం కొరకు కాం(గ్రెస్,బిజేపిల మండల స్ధాయి నాయకులు పార్టీలను వదలకుండా తమ శాయాశక్తిగా పార్టీల భలోపేతానికి కృషి చేస్తూముందకు సాగారు తప్పా వారి పార్టీలను వీడక పార్టీలను భలోపేతం చేశారు. అటు బిఆర్‌యస్ పార్టీ సైతం మండలంలో అంతతం (ప్రాధాన్యం సంతరించుకుని ఉండగాపార్టీని అంటుపెట్టుకుని మండల ఎంపిపి పీఠం సైతం సైవసం చేసుకునే స్ధితికి పార్టీఅధ్యక్షుడు కృషి చేశారు.మర్పల్లి మండల కాం(గ్రెస్ పార్టీ అధ్యక్షునిగా గత పది పంవ్తసరాలు ఏలాంటి అధికారం లేకున్నా పార్టీ భలోపెతానికి కృషిచేస్తూ ముందుకు నడిపిని ఉప్పరి రవిందర్‌నేడు మర్పల్లి మండలం కాం(గ్రెస్ పార్టీకి కంచుకోటగా నిలుస్తూ మండల ఎంపిపి,జడ్పీటీసి పీఠం సైతం కైవసం చేసుకోవడానికి సిద్దంగా ఉందనీ రాష్ట్రంలో కాం(గ్రెస్ అధికారం పొంద గానే కొత్త,కొత్త నాయకులు వస్తూవారికి అధికారాలు దూరం చేశారనీ కొందరు పార్టీలకార్యకర్తలు గుసగుస లాడుకుంటూన్నారు.ఇక బిఆర్‌యస్ పార్టీ మండలంలో వెనకబడి ఉండగా,పార్టీ అధ్యక్షునిగా పంచలింగాల్ (గ్రామానికి చెందిన సురేశ్,జిల్లా (గ్రంథాలయా మాజీ చైర్మన్ కొండల్‌రెడ్డి సహాయ సాకారాలతో పార్టీని మరింత భలోపేతం చేసి మండల ఎంపిపి,జడ్పీటీసి పదవులు సైతం బిఆర్‌యస్ కైవసం చేసుకునూలా పార్టీని భలోపేతం చేశారు. ఇక పార్టీ భలోపేతం కాగానే అధ్యక్ష పదవిని మార్పు చేశారనీ కొందరు బిఆర్‌యస్ పార్టీ కార్యకర్తలు పేర్కోంటున్నారు.ఇక బాజాపా పార్టీ మర్పల్లి మండలంలో పూర్తిగా వెనక బడి ఉండేది కనీసం కార్యకర్తలు కూడా సక్రమంగా లేకున్నా గత 20 సంవత్సరాలుగా పార్టీని అంటు పెట్టుకుని ఉంటూ భాజాపా పార్టీ భలోపెతానికి కృషిచేసిన బన్నే మల్లేశ్‌యాదవ్,గత ఎంపిఎన్ని
కలలో మర్పల్లి మండలంనుండి అత్యధిక మెజార్టి తెవడానికి ఎంతో కృషిచేశారనీ ఇక దేశంలో,భాజాపా అధికారం మర్పల్లి లో ,చేవేళ్ళ ఎంపి కొండ విశ్వేశ్వర్‌రెడ్డి గెలు పొందగా భాజాపా మండల పార్టీ అధ్యక్షునిగా మార్పు చేయడం ఎంత వరకు సమంజసమనీ కొందరు ఆయా పార్టీల భాజాపా నాయకులు,కార్యకర్తలు విమర్శిస్తూన్నారు.దీనికంతటి కి కారణం మల్లేశ్‌యాదవ్ బీసీగా ఉండడమే కారణామా అని కొందరు భాజాపా కార్యకర్తలు పేర్కోంటున్నారు.ఇక మూడు (ప్రధాన పార్టీల నాయకులు తమకు మండల ఎంపీపీ,జడ్పీటీసిలలో స్ధానం కలించాలనీ వారు కోరుతున్నట్లు విశ్వనీయా సమాచారం.

## మహబూబ్ సబ్ దర్గా ఉత్సవాలు నిర్వహించిన గ్రామ పెద్దలు సుదర్శన్ రెడ్డి



వికారాబాద్ డెస్క్,మేజర్ న్యూస్( అక్టోబర్ 04): తాండూరు మండల పరిధిలోని చం(ద్రవంచ (గ్రామం పరిధిలోని మై సాబ్ జాతర మై సాబ్ దర్గా జాతర ఉత్సవాలు శని వారం ఘనంగా నిర్వహించారు. మహబూబ్నగర్ (ప్రత్యేక పూజలు నిర్వహించిన (గ్రామ పెద్దలు భక్తిని చాటుకున్నాడు. కులమతాలకు అతీతంగా మండల పరిధిలోని చిట్టి ఘనపూర్ కరన్ కోట్, మిట్ట బాసుపల్లి గుంట బాసుపల్లి (గ్రామాల (ప్రజలు సరదా దగ్గర (ప్రత్యేక పూజలు నిర్వహించి భక్తిని చాటుకున్నారు.ఈ కార్య(క్రమంలో (గ్రామ పెద్దలు ,యువకులు పాల్గొన్నారు.

## కీసరలో ఆటో పార్కింగ్ వివాదం ఘర్షణగా మారింది

**ఇరువర్గాల మధ్య ఉద్రిక్తత - ప్రజా శాంతి భంగం - పోలీసుల జోక్యంతో పరిస్థితి అదుపులోకి**

కీసర,మేజర్ న్యూస్ (అక్టోబర్ 4): కీసర యంఆర్వో కార్యాలయం సమీపంలో ఆటో పార్కింగ్ వివాదం తీ(వరూపం దాల్చి ఘర్షణకు దారితీసింది. నికీతా రెస్టారెంట్ పక్కన ఉన్న వెంచర్ వద్ద శనివారం ఉదయం సుమారు 10 గంటల సమయంలో రెండు వర్గాలు పరస్పరం తగాదా పడి ఒకరిపై ఒకరు దాడి చేసుకునే (ప్రయత్నం చేశాయి.కీసర పోలీస్ ఇన్స్పెక్టర్ అర్కపల్లి ఆంజనేయులు తెలిపిన వివరాల (ప్రకారం ు ఈ ఘర్షణలో ముద్దం (శ్రీశైలం, ముద్దం మల్లేష్, ముద్దం వెంకటేష్, మచాని రాజు, అలాగే బర్షిగూడా నివాసితులు (శవణ్, తేజ గౌడ్, మణికంఠ, డి.జె. నరేష్, గోపీ, నిఖిల్, సాయి (ప్రసాద్, రుద్రా టీమ్ వంశీ ఒకవైపు ఉండగా, మరోవైపు దందుగుల గణేశ్ అనుచరులు ు దందుగుల రవి, వేణుల సొమశంకర్, వేణుల నందకిషోర్, సమగల్ల అరవింద్, సమగల్ల జగదీశ్, దందుగుల దినేష్, దందుగుల మనోజ్ ఉన్నారు. ఆటో పార్కింగ్ స్థలంపై జరిగిన వాగ్వాదం కొద్దిసేపులోనే తీ(వరూపం దాల్చడంతో స్థానికులు ఆందోళన చెందారు. సమాచారం అందుకున్న వెంటనే కీసర పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని ఇరువర్గాలను నియం(త్రించి పరిస్థితిని సర్దుబాటు చేశారు.

ఈ సందర్భంగా ఇన్స్పెక్టర్ ఆంజనేయులు మాట్లాడుతూ, "(ప్రజా శాంతి భ(ద్రతకు భంగం కలిగించే (ప్రయత్నం ఎవరైనా చేస్తే కఠిన చర్యలు తీసుకుంటాం. (ప్రజలు చట్టాన్ని తమ చేతుల్లోకి తీసుకోవద్దు. వివాదాలు ఏర్పడినప్పుడు వెంటనే పోలీసులను సం(ప్రదించాలి," అని హెచ్చరించారు. ఈ ఘటనలో ఇరువర్గాలపై %దీచీూ% 194(2) సెక్షన్ కింద కేసు నమోదు చేసి, వారిని కీసర తహసీల్దార్ (%వీ=ూ%) ముందు బైండ్ ఓవర్ చేసినట్లు ఆయన తెలిపారు.

## సీఎం రేవంత్ రెడ్డికి దసరా శుభాకాంక్షలు తెలియజేసిన దోమ మండల యూత్ జనరల్ సెక్రెటరీ సురేష్



దోమ, మేజర్ న్యూస్ (అక్టోబర్ 04)ః దోమ మండల పరిధిలోని బుద్లాపూర్ (గ్రామానికి చెందిన దోమ మండల యూత్ జనరల్ సెక్రెటరీ సురేష్ ఆధ్వర్యంలో దసరా పండుగ సందర్భంగా (గ్రామానికి చెందిన కాం(గ్రెస్ పార్టీ నాయకులు తెలంగాణ రాష్ట్ర ముఖ్యమం(త్రి రేవంత్ రెడ్డి కి పరిగి ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డికి తాండూర్ ఎమ్మెల్యే బుయ్యాని మనోహర్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించి దసరా శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్య(క్రమంలో దోమ మండల వివిధ (గ్రామ కాం(గ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## స్ధానిక సంస్ధల ఎన్నికలలో భారి మెజార్టీ సాధించాలి

▶▶ వికారాబాద మాజీ ఎమ్మెల్యే మెతుకు ఆనంద్ ▶▶ (ప్రతి కార్యకర్త ఓ సైనికుడు కావాలి ▶▶ గెలుపే లక్ష్యంగా ఉద్య మించాలి



మర్పల్లి మేజర్‌న్యూస్ (అక్టోబర్04)రాబోయే స్ధానిక సంస్థల ఎన్నికలలో (ప్రతి కార్యకర్త ఓ సైనికుడిలా పోరాడి గెలుపే లక్ష్యంగా ఉద్యమించాలనీ వికారాబాద్ మాజీ ఎమ్మేల్యే మెతుకు ఆనంద్ అన్నారు.మర్పల్లి మండలంలోని పట్లూర్ (గ్రామా నికి చెందిన బిఆర్‌యస్ నాయకులు,కార్యకర్తలు మాజీ సర్పంచ్ ఇందిరఅశోక్ ఆద్వర్యంలో శనివారము బిఆర్‌యస్ జిల్లా అధ్యక్షుడవికారాబాద్ మాజీ ఎమ్మేల్యే మెతుకు ఆనంద్‌ను దసరా పండుగ సందర్బంగా ఆయన నివాసంలో కలిశారు.ఈసందర్బంగా ఆయన మాట్లాడతూ రాబోయే స్ధానిక సంస్థల ఎన్నికలు పార్టీ పటిష్టతకు రాష్ట్ర రాజకీయాలను శాశించాలంటే పునా దులనీ స్ధానిక సంస్థల ఎన్నికలలో (ప్రతి కార్యకర్త ఓ సైనికుడిలా పోరాడి విజయం సాధించాలనీ ఆయన తెలిపారు.ఈ కార్య(క్రమంలో మాజీ సర్పంచ్ ఇంది రఅశోక్,మాజీ ఉపసర్పంచ్ మోాజ్ నాయకులు రవి,అంజయ్యఅశోక్, షఫి,శంకర్, ఆసీఫ్, భాలేష్, సుభాష్, జానీచింటూ,తదితరులు పాల్గోన్నారు.

## డంపింగ్ యార్డ్ చెత్తకుప్పల తొలగింపు పనుల పర్యవేక్షణ

**ఎమ్మెల్యే చొరవ - అధికారుల వేగవంతమైన చర్యలు**



ఘట్‌కేసర్ రూరల్, మేజర్ న్యూస్ (అక్టోబర్ 04) : పోచారం మున్సిపాలిటీ యంనంపేట్ పరిధిలోని డంపింగ్ యార్డ్‌లో పేరుకుపోయిన చెత్తకుప్పలను శనివారం తొలగించే పనులను మున్సిపాలిటీ మాజీ వైస్ ఛైర్మన్ నానావత్ రెడ్యా నాయక్ పర్యవేక్షించారు. ఈ సందర్భంగా రెడ్యా నాయక్ మాట్లాడుతూ స్థానిక (ప్రజలకు ఇబ్బందికరంగా మారిన చెత్తకుప్పల సమస్యను మాజీ మం(త్రి, మేడ్చల్ ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి దృష్టికి తీసుకెళ్లగా, ఆయన ఆదేశాల మేరకు మున్సిపాలిటీ కమిషనర్ నిత్యానందం ఆధ్వర్యంలో చెత్త తొలగింపు, శు(భపరిచే పనులు చేపట్టినట్లు చెప్పారు. సమస్య పరిష్కారంలో చొరవ చూపిన ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డికి ఆయన (ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్య(క్రమంలో బిఆర్ఎస్ పార్టీ (ప్రధాన కార్యదర్శి నల్లవెల్లి శేఖర్ ముదిరాజ్, మున్సిపాలిటీ సూపర్వైజర్ గాంధారి అశోక్, మున్సిపల్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు దాటుతున్న వృద్ధురాలిని ఢీకొట్టిన బైక్

**తీవ్ర గాయాలతో చికిత్స పొందుతూ మృతి**

కీసర,మేజర్ న్యూస్ (అక్టోబర్ 4): రోడ్డు దాటుతున్న ఓ వృద్ధురాలు బైక్ ఢీకొట్టడంతో మృతి చెందిన ఘటన కీసర పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. కీసర పోలీస్ ఇన్స్పెక్టర్ అర్కపల్లి ఆంజనేయులు వివరాలు వెల్లడి చేస్తూ, గత శు(క్రవారం మధ్యాహ్నం సుమారు 3.30 గంటల సమయంలో, కీసరలోని వెంకట సాయి థియేటర్ ఎదుట రోడ్డు దాటుతున్న శు గురా బాయి గణపత్ ఇంగోలే (65) అనే వృద్ధ మహిళను, కీసర నుండి ఈసీఐఎల్ వైపు వెళ్తున్న బైక్ (నంబర్: %ూ 08 ఈు% 4172) ఢీకొట్టిందని తెలిపారు. ఈ (ప్రమాదంలో ఆమెకు తీ(వ గాయాలు కావడంతో స్థానికులు వెంటనే గాంధీ ఆసుప(త్రికి తరలించారు. అయితే చికిత్స పొందుతూ ఆమె మృతి చెందినట్లు ఇన్స్పెక్టర్ ఆంజనేయులు తెలిపారు.

ఈ ఘటనపై కీసర పోలీస్ స్టేషన్ లో కేసు నమోదు చేసి దర్యాప్తు కొనసాగిస్తున్నట్లు ఆయన వివరించారు.

## అనంతగిరిపల్లిలో ఘనంగా శ్రీ అనంతపద్మనాభ స్వామి ఊరేగింపు కార్యక్రమం






వికారాబాద్, మేజర్ న్యూస్ (అక్టోబర్ 04)ఃఅనంతగిరిపల్లి (గ్రామంలో అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో శ్రీ అనంత పద్మనాభస్వామి ఊరేగింపు ఉత్సవాన్ని ఘనంగా నిర్వ హించారు. శనివారం ఆలంపల్లి నుండి అనంతగిరిపల్లి గుండా అనంతగిరి గుట్టకు స్వామి వారిని ఊరేగింపుగా తీసుకెళ్లారు. (గ్రామానికి స్వామి వారి రాకతో అనంతగిరిపల్లిలో పండుగ వాతావరణం నెలకొంది. (గ్రామ పెద్దలు, యువకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. చిన్నారులు నృత్య (ప్రదర్శనలు ఆకట్టుకున్నారు. (గ్రామంలో ఘనంగా స్వామి వారి ఊరేగింపు చేయడంలో (గ్రామ పెద్దలు, యువకులు (ప్రధాన పాత్ర పోషించారు.

## పరిగి ఎమ్మెల్యే టి. రామ్మోహన్ రెడ్డికి దసరా శుభాకాంక్షలు తెలిపిన ఐనాపూర్ కాం(గ్రెస్ పార్టీ నాయకులు



దోమ, మేజర్ న్యూస్ (అక్టోబర్ 04)ః దోమ మండల పరిధిలోని ఐనాపూర్ (గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్, ఇందిరమ్మ కమిటీ అధ్యక్షులు ఈడిగి ఆశన్న గౌడ్ ఆధ్వర్యంలో దసరా పండుగ సందర్భంగా ఐనాపూర్ (గ్రామానికి చెందిన కాం(గ్రెస్ పార్టీ నాయకులు పరిగి పట్టణంలో ఎమ్మెల్యే జిల్లా కాం(గ్రెస్ పార్టీ అధ్యక్షులు రామ్మోహన్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించి దసరా శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్య(క్రమంలో భారీగా ఐనాపూర్ (గ్రామ కాం(గ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# మందుబాబులకు అడ్డాగా ప్రభుత్వ పాఠశాల..



కుల్కచర్ల రూరల్, మేజర్ న్యూస్ (అక్టోబర్ 04)గ్రామాలలో మందు బాబులకు బెల్టు షాపులు సరిపోవు అన్నట్లు ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలను అడ్డాలుగా చేసుకొని, మద్యం తాగి మందు ఖాళీ బాటిళ్లను పాఠశాల ఆవరణలోనే వదిలి వెళుతున్నారు.
వివరాల్లోనికి వెళితే కుల్కచర్ల మండల పరిధిలోని చింతల్ కుంట తండాలో ప్రాథమిక పాఠశాలలో కొంతమంది ఆకతాయిలు మద్యం బాటిళ్లను తెచ్చుకొని తాగి, సీసాలను అక్కడే వదిలి వెళ్లారు. మరికొన్ని సీసాలు పగులగొట్టారు. దసరా సెలవుల తర్వాత పాఠశాలలు పునః ప్రారంభం కావడంతో ఉపాధ్యాయులు పాఠశాలకు చేరుకొని పరిసరాలను చూసి విస్మయానికి గురయ్యారు. సంఘటన స్థలానికి చేరుకున్న బిందెం గడ్డ తండా బూత్ అధ్యక్షుడు ధర్మా స్థానికులతో కలిసి పాఠశాల పరిసరాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... పాఠశాలకు ప్రహరీ గోడ లేనందున ఆకతాయిలకు పాఠశాల అడ్డగా మారిందన్నారు. పాఠశాలకు ప్రహరీ గోడ ఏర్పాటు చేసి ఆకతాయిలను గుర్తించి చర్యలు తీసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు నేనవత్ శ్రీనివాస్, నేనవత్ మల్లేష్, మరియు విస్లావత్ గోపాల్ తదితరులు ఉన్నారు.




# తాండూరులో మద్యం బెల్టు షాపుల రగడ...

▶▶ బెల్టు షాపులపై భగ్గుమన్న ప్రజలు ▶▶ ఎక్సైజ్ ఆఫీసును ముట్టడించిన జనం

తాండూరు, మేజర్ న్యూస్(అక్టోబర్ 04): తాండూరు మున్సిపల్ పరిధిలోని వివిధ ప్రాంతాలలో విచ్చలవిడిగా మద్యం బెల్టు షాపులు పెద్ద ఎత్తున కొనసాగుతున్నాయి అని,వీటిని వెంటనే మూసి వేయాలని ప్రజలు ఆందోళన కు దిగుతున్నారు.ఎక్కడ చూసినా బెల్టు షాపుల రగడ కొనసాగుతోంది.ఇందులో భాగంగానే శనివారం నాడు తాండూరు మున్సిపల్ పరిధిలోని పాత తాండూరుకు చెందిన ప్రజలు ఆందోళనకు పూనుకొని తాండూరులోని సాయిపూర్ లో గల ఎక్సైజ్ కార్యాలయాన్ని ముట్టడించారు.పాత తాండూరులోని తెలుగు గడ్డ ప్రాంతంలో విచ్చలవిడిగా బెల్టు షాపులు కొనసాగుతున్నాయని,దీంతో ఎన్నో అనర్థాలు జరుగుతున్నాయని ఆ ప్రాంతానికి చెందిన స్థానికులు ముఖ్యంగా మహిళలు పెద్ద సంఖ్యలో కార్యాలయానికి చేరుకుని నిరసన వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.... బెల్టు షాపులను మూసివేయాలని గగ్గోలు పెడుతున్న ఎవరూ పట్టించుకోవడం లేదని,ఇదే ధోరణి కొనసాగితే ఎక్సైజ్ కార్యాలయానికి తాళం వేసి ముట్టడిస్తాం అని వారు పేర్కొన్నారు.దీంతో సిబ్బంది కలగజేసుకొని ఈ విషయాన్ని ఉన్నతాధికారులకు తెలియజేసి చర్యలు తీసుకుంటామని చెప్పడంతో




శాంతించారు.ఇదిలా ఉండగా పట్టణం పరిధిలోని కూకట్ రోడ్డు,గౌతాపూర్ రోడ్డు,కోనాపూర్ రోడ్,సాయిపూర్,మాణిక్ నగర్,పాత తాండూరు తోపాటు తదితర ప్రాంతాల్లో విచ్చలవిడిగా బెల్టు షాపులు కొనసాగుతున్నాయని,తరచుగా రగడ జరుగుతూనే ఉంది.ఎక్సైజ్ శాఖ అధికారులు మాత్రం నోరుమెదపడం లేదు,ఇప్పటికైనా బెల్టు షాపులు మూసివేయడానికి చర్యలు తీసుకోవాలని పలువురు డిమాండ్ చేస్తున్నారు.

# అడవి పందుల నుండి పంటలను రక్షించుకుందాం...

## రైతులు ఈ సదావకాశాన్ని సద్వినియోగం చేసుకొని తమ పంట పొలాలను కాపాడుకోవాలి : ఎమ్మెల్యే టి ఆర్ ఆర్



పరిగి. మేజర్ న్యూస్ (అక్టోబర్ 04). అడవి పందుల నుండి పంటలను రక్షించుకుందామని ఈ అవకాశాన్ని రైతులు సద్వినియోగం చేసుకొని తమ పంట పొలాలను కాపాడుకోవాలని పరిగి ఎమ్మెల్యే డాక్టర్ టి. రాంమోహన్ రెడ్డి అన్నారు. పరిగి పట్టణంలోని ప్రజా భవన్ (ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం)లో పంట పొలాల చుట్టూ విద్యుత్ ఏర్పాటు చేయవద్దంటూ ఫారెస్ట్ అధికారులతో కలిసి పత్రికా సమావేశం నిర్వహించి రైతులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే టి ఆర్ ఆర్ మాట్లాడుతూ ...గ్రామాల్లోకి వచ్చి పంట పొలాలను పాడుచేస్తున్న అడవి పందులను చట్ట ప్రకారం అంతం చేద్దామని అన్నారు.పంట పొలాలను రక్షించేందుకు వేసిన విద్యుత్ కంచె రైతులనే బలి తీసుకుంటుందని,పరిగి నియోజకవర్గ వ్యాప్తంగా సుమారు 6 మంది రైతులు పంటలను రక్షించేందుకు ఏర్పాటు చేసిన కంచెకు బలి అయ్యారని తెలియజేశారు. తమ పంటను రక్షించేందుకు విద్యుత్ కంచె ఏర్పాటు చేసి పక్క పొలం రైతులకు కూడా ప్రాణాలను బలి తీసుకుంటున్నారన్నారు. తమ పంట పొలాలకు కంచెలుగా విద్యుత్ వైర్లు ఏర్పాటు చేసి రైతులను బలి తీసుకుంటే కఠిన చర్యలు తీసుకుంటారని తెలియజేశారు. రైతుల పంట పొలాలను పాడు చేసే అడవి పందులు ఉన్న వివరాలను లిఖితపూర్వకంగా రాసి దరఖాస్తు చేసుకుంటే చట్టపరంగా ఏర్పాటు చేసిన (హంటర్) షూటర్ ద్వారా అడవి పందులను అంతం చేస్తున్నారని తెలియజేశారు. అడవి పందుల బెడద ఉన్న రైతులు మీ గ్రామ పంచాయతీ కార్యదర్శి ద్వారా ఫార్మ్ పై సంతకం చేయించి అటవీ శాఖ అధికారులకు దరఖాస్తు చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ అధ్యక్షులు పార్థసారథి పంతులు, పరిగి మార్కెట్ కమిటీ చైర్మన్ పరశురాం రెడ్డి,పట్టణ అధ్యక్షులు ఎర్రగడ్డ పల్లి కృష్ణ,పరిగి మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ఎండి.అయూబ్,డిసిసి ప్రధాన కార్యదర్శి హనుమంతు ముదిరాజ్,కాంగ్రెస్ పార్టీ నాయకులు దండు అశోక్,అనెం ఆంజనేయులు, రాజ పుల్లారెడ్డి, తౌరియా నాయక్, అయూబ్, ఆనంద్, నాగవర్ధన్, వెంకటేష్,భాస్కర్ రెడ్డి, శ్రీధర్, రహీం పటేల్, పెంటన్న, కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజాసేవ చేసేందుకు సై..

▶▶ బిజెపి జెడ్పిటిసి అభ్యర్థి రేసులో గుడాల సునీత వెంకటేష్ ముదిరాజ్

▶▶ బిజెపి పార్టీ అధిష్టాన అండదండలు మాకే ఉన్నాయంటూ ప్రచారం..

▶▶ కేంద్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలను గ్రామ గ్రామాన అవగాహన కల్పిస్తూ ప్రచారం చేసేందుకు సిద్ధం



కుల్కచర్ల రూరల్, మేజర్ న్యూస్ (అక్టోబర్ 04):ఈ నెలలోనే జడ్పీటీసీలకు రెండు విడతలుగా నిర్వహించనున్నట్లు రిజర్వేషన్లు ప్రకటించి ఎన్నికల తేదీలను రాష్ట్ర ఎన్నికల కమిషన్ ప్రకటించిన నేపథ్యంలో కుల్కచర్ల జెడ్పీటీసీ బీసీ మహిళ కోటాలో నిలబడేందుకు సిద్ధంగా ఉన్నామని కుల్కచర్ల మండల బిజెపి మండల పార్టీ అధ్యక్షుడు గుడాల వెంకటేష్ ముదిరాజ్ సతీమణి సునీత పేర్కొన్నారు. అధికారికంగా ప్రతిపాదనలు లేనప్పటికీ అధిష్టానం అండ ఉందంటూ మండలంలోని జోరుగా బిజెపి నాయకులు ప్రచారం చేసుకుంటున్నారు. సామాజిక స్పృహ అన్ని వర్గాల అభ్యున్నతికి పాటుపడే నాయకురాలు రాజకీయ అనుభవం అంతగా లేకున్నా విద్యావంతురాలుగా సమాజం పట్ల అవగాహన ఉన్న తమకే అధిష్టానం మద్దతు లభిస్తుందని ఆశ భావం వ్యక్తం చేస్తున్నారు. కేంద్రంలో నరేంద్ర మోడీ ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాలను గడపగడపకు అవగాహన కల్పిస్తూ కమలం పువ్వు గుర్తుకు ఓటు వేయాల్సిందిగా అభ్యర్థిస్తామని చెప్పారు. ఏది ఏమైనాప్పటికీ సీనియర్ నాయకులను ఒప్పించి జడ్పిటిసి అభ్యర్థిగా బరిలో ఉండటం కత్తి మీద సాము వంటిదే అని పలువురు అనుకుంటున్నారు.

# ఏం చేద్దాం... ఏలా ప్లాన్ చేద్దాం...

▶▶ జెడ్పీ పీఠం దక్కించుకునేందుకు ఏలా ముందుకు వెళ్దాం ▶▶ 4 గురు మాజీ ఎమ్మెల్యేల భేటీ ▶▶ జెడ్పీ చైర్మన్ బిఆర్ఎస్ కైవసం చేసుకుంటుంది

▶▶ వికారాబాద్ జిల్లా మాజీ ఎమ్మెల్యేలు



వికారాబాద్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (అక్టోబర్ 04):వికారాబాద్ జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్ నివాసంలో శనివారం మాజీ ఎమ్మెల్యేలు నరేందర్ రెడ్డి, మహేష్ రెడ్డి ,రోహిత్ రెడ్డిలు కలుసుకున్నారు.ఈ సందర్భంగా వారు ఒకరికొకరు జమ్మి పెట్టుకుని విజయదశమి శుభాకాంక్షలు తెలుపుకున్నారు. అనంతరం వికారాబాద్ జిల్లా ప్రస్తుత రాజకీయాలు మరియు రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలపైన సుదీర్ఘంగా చర్చించారు.ఈ సందర్భంగా వారు జడ్పీ పీఠాన్ని ఏ విధంగా కైవసం చేసుకోవాలో అని ప్లాన్ చేశారు. ఎట్టి పరిస్థితుల్లో వికారాబాద్ జెడ్పి పై బిఆర్ఎస్ జండా ఎగరవేస్తామని వారు ధీమా వ్యక్తం చేశారు.మాజీ మంత్రివర్యులు, మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డిని త్వరలో కలుస్తామని తెలిపారు.

# మాజీమంత్రి, ఎమ్మెల్యే సభితా రెడ్డికి దసరా శుభాకాంక్షలు తెలిపిన షఫీ



వికారాబాద్, మేజర్ న్యూస్ (అక్టోబర్ 04):మాజీ మంత్రి వర్యులు, ప్రస్తుత మహే శ్వరం ఎమ్మెల్యే పట్లోళ్ల సబితా ఇంద్రారెడ్డి ని నగరంలోని ఆమె నివా సంలో శని వారం బిఆర్ఎస్ పార్టీ యువ నాయకుడు షఫీ కలిసి దసరా శుభాకాంక్షలు తెలిపారు.

# నిరుపేదలకు ఉచిత వైద్య శిబిరం నిర్వహించడం అభినందనీయం

## ఎమ్మెల్యే కెపి.వివేకానంద్




కొంపల్లి మేజర్ న్యూస్ : నిరుపేదలకు ఉచిత వైద్య శిబిరం నిర్వహించడం అభినందనీయమని బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ అన్నారు.

శనివారం కొంపల్లి మున్సిపాలిటీ పరిధిలోని మల్టీపర్పస్ కమ్యూనిటీ హాల్ నందు "ఇస్మాయిలీ సివిక్" ఆధ్వర్యంలో ఇస్మాయిల్ కౌన్సిల్ ఫర్ సికింద్రాబాద్ సౌజన్యంతో ఏర్పాటు చేసిన ఉచిత మెగా వైద్య శిబిరాన్ని బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నిరుపేదలకు వరం ఉచిత వైద్య శిబిరం అని అన్నారు. అనేక సంవత్సరాలుగా ఈ ఉచిత వైద్య శిబిరాలతో నిరుపేదలకు వైద్య సేవలు అందిస్తున్న ఇస్మాయిల్ సివిక్ సంస్థకు ప్రత్యేక అభినందనలు తెలిపారు. రానున్న రోజుల్లో కూడా నిరుపేదలకు వైద్య సేవలు అందించేందుకు మరిన్ని శిబిరాలను "ఇస్మాయిలీ సివిక్" ఏర్పాటు చేయాలని, వారికి మా సహాయ సహకారాలు ఎప్పుడూ ఉంటాయని అన్నారు. ఈ వైద్య శిబిరంలో దాదాపు పదికి పైగా ఆస్పత్రులు పాల్గొని దాదాపు 400 మంది నిరుపేదలకు తమ వైద్య సేవలను అందించారు. ఈ కార్యక్రమంలో కొంపల్లి మున్సిపాలిటీ మాజీ చైర్మన్ సన్న శ్రీశైలం యాదవ్, మాజీ ఎంపీపీ సన్న కవితాశ్రీశైలం యాదవ్, బిఆర్ఎస్ పార్టీ కొంపల్లి మున్సిపాలిటీ అధ్యక్షులు ప్రభాకర్ రెడ్డి, నాయకులు జంధా కుమార్, సంగీతా రెడ్డి, వేణు యాదవ్, ఇస్మాయిల్ కౌన్సిల్ ఫర్ సికింద్రాబాద్ అధ్యక్షులు ఇక్బాల్ మందని తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా దుర్గమాత నిమ్మజనం వేడుకలు

## పాల్గొన్న కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్



గచ్చిబౌలి,మేజర్ న్యూస్ : శేరిలింగంపల్లిలోని తారానగర్, కొండాపూర్ మరియు వివిధ కాలనీలలో నిర్వహించిన దుర్గమాత ఊరేగింపు కార్యక్రమంలో శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ ముఖ్య అతిథులుగా పాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా నృత్యాలు, మేళతాళాలతో ఊరేగింపు నిర్వహించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ.. శేరిలింగంపల్లి డివిజన్ లో వివిధ కాలనీలలో ఏర్పాటు చేసిన, దసరా నవరాత్రుల్లో విశేష పూజలు అందుకున్న దేవి మాత విగ్రహాల నిమజ్జనం ఘట్టంలో భాగంగా కన్నుల పండువగా అంగరంగా వైభవంగా ఊరేగింపు కొనసాగుతుందని అన్నారు. ఇలాంటి కార్యక్రమాలు ఐక్యమత్యం పెంపొందుతుందని అన్నారు. ప్రతి ఒక్కరికి విజయదశమి శుభాకాంక్షలు తెలిపారు. అమ్మవారి ఆశీస్సులతో ప్రజలందరూ ఆయురారోగ్యాలతో, అష్టైశ్వర్యాలతో ఉండాలని అమ్మవారిని వేడుకున్నట్లు తెలిపారు.

# బిఆర్ఎస్ పార్టీలో చేరిన మజీద్ బండ కాంగ్రెస్ నాయకులు

## గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన మారబోయిన రవి యాదవ్




కొండాపూర్,మేజర్ న్యూస్ : శేరిలింగంపల్లి డివిజన్ పరిధిలోని నెహ్రూనగర్ కాలనీ కాంగ్రెస్ పార్టీకి చెందిన నాయకులు పార్టీని వీడి బీఆర్ఎస్ పార్టీలో చేరారు.సఫియా బేగం నేతృత్వంలో బిఆర్ఎస్ పార్టీలో చేరిన వారి మారబోయిన రవి యాదవ్ గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం మారబోయిన రవి యాదవ్ మాట్లాడుతూ "బీఆర్ఎస్ పార్టీ ఎల్లప్పుడూ పేదల, వృద్ధుల, మహిళల పక్షాన నిలపడే పార్టీ అన్నారు. ప్రస్తుతం రాష్ట్రంలో పింఛన్లు పంపిణీలో అనేక మంది వృద్ధులు, మహిళలు సమస్యలు ఎదుర్కొంటున్నట్లు ఆరోపణలు వస్తున్నాయి.గతంలో కేసీఆర్ ప్రభుత్వంలో వృద్ధులకు వివిధ సంక్షేమ పథకాలు అందించారని అన్నారు. ప్రజల సంక్షేమం కోసం మరింత నిబద్ధతతో పని చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో కే.ఎన్.రాములు, శ్రీకాంత్ యాదవ్, గడ్డం శ్రినివాస్, వాకిటి శంకర్, నర్సింహా గౌడ్, సఫియా బేగం, ర్వతి,జనాబాయి,రుక్కమ్మ, మల్లేష్, రమేష్, షేక్ యూనుస్, మన్నెం, రాధమ్మ, స్థానిక నాయకులు, పార్టీ కార్యకర్తలు, పాల్గొన్నారు.

# తెలంగాణ మైనార్టీ రెసిడెన్షియల్ పాఠశాలల్లో ఔట్ సోర్సింగ్ పద్ధతిలో పనిచేసేందుకు అభ్యర్థుల నుంచి దరఖాస్తుల స్వీకరణ

సిటీబ్యూరో,మేజర్న్యూస్ః తెలంగాణ మైనార్టీ రెసిడెన్షియల్ పాఠశాలల్లో ఔట్ సోర్సింగ్ పద్ధతిలో పనిచేయుటకు అర్హత కలిగిన అభ్యర్థులనుంచి దరఖాస్తులను స్వీకరిస్తున్నట్లు జిల్లా మైనార్టీ సంక్షేమ శాఖ అధికారి ఇలియాస్ అహ్మద్ ఓ ప్రకటనలో తెలిపారు. అర్హతగల అభ్యర్థులు ఈనెల 6వ తేదినుంచి 9వ తేదిలోపు దరఖాస్తులను సమర్పించుకోవచ్చన్నారు. అర్హులైన ఆసక్తిగల అభ్యర్థులు టిఆర్ఈఐబి నిబంధనలకు అనుగుణంగా తగిన విద్యార్హతలు కలిగి ఉండాలన్నారు. తగిన ధృవీకరణ పత్రాలతోపాటు తమ రెజ్యూమ్‌లనుకూడ కార్యాలయ పనివేళల్లో వ్యక్తిగతంగా,నాంపల్లి పబ్లిక్ గార్డెన్ ఏదురుగానున్న హజ్ హౌస్‌లోని రూమ్‌నెం.606లో దరఖాస్తులను అందజేయాలన్నారు. కేవలం షార్ట్ లిస్ట్ చేయబడిన అభ్యర్థులను మాత్రమే ఏంపిక ప్రక్రియకు పిలుస్తున్నట్లు,ఖాళీగా ఉన్న పోస్టులను ఈ దిగువ తెలుపుతున్నట్లు ఆయన చెప్పారు. జెఎల్ ఫిజిక్స్,జెల్ ఇంగ్లీషు,జెఎల్ టిహెచ్ఎం-2,జెఎల్ టిహెచ్ఎం-3,జెఎల్ సివిక్స్, పిజిటి బయో-సైన్స్,పిజిటి ఇంగ్లీషు,స్టాఫ్ నర్సు,పి.డి.ల పోస్టులు బార్కాస్, యాకుత్‌పురా,గోల్కొండ, బహదూర్‌పురా, సికింద్రాబాద్, చంద్రాయణ్‌గుట్ట, బహదూర్‌పురా-బి2,సికింద్రాబాద్ జి.1,బహదూర్‌పురా జి 2, గోల్కొండ జి 2, గోల్కొండ టిఎంఆర్‌జెసి గోల్కొండ జి 2లోగల పాఠశాలల్లో పోస్టులు ఖాళీగా ఉన్నాయని,ఖాళీగానున్న పోస్టులను భర్తీ చేస్తున్నట్లు, ఈ పోస్టులపట్ల ఆసక్తి ఉన్న వారు దరఖాస్తు చేసుకోవాలని ఆయన కోరారు.

# ఎమ్మెల్సీ పదవి విషయంలో వస్తున్న అపోహల విషయంపై కార్యకర్తలు అధైర్యపడవద్దు

## మహ్మద్ అజారుద్దీన్



సోమాజిగూడ/మేజర్ న్యూస్: త్వరలోనే తాను ఎమ్మెల్సీగా అవుతానని తనకు కాంగ్రెస్ పార్టీపై నమ్మకం ఉందని తనపై వస్తున్న వదంతులు నమ్మవద్దని మాజీ క్రికెటర్, కాంగ్రెస్ నేత మహ్మద్ అజారుద్దన్ అన్నారు. నాలుగైదు రోజుల నుంచి ఆయన నివాసానికి పెద్ద ఎత్తున మైనార్టీ నేతలు, కార్యకర్తలు వస్తూ తన ఎమ్మెల్సీ అభ్యర్థిత్వం అనుమానాలు వ్యక్తం చేస్తున్న నేపథ్యంలో ఆయన వారికి నచ్చజెప్పి పంపిస్తున్నారు. జూబ్లీహిల్స్ ఎన్నికలు దగ్గరికొస్తున్న వేళ ఈ ఎన్నికల్లో అజారుద్దీన్ పోటీ చేయాలంటూ మైనార్టీ నేతలు ఆయనపై ఒత్తిడి తీసుకొస్తున్నారు. తనకు సోనియగాంధీతో పాటు రాహుల్ గాంధీ, ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే, కేసీ వేణుగోపాల్, సీఎం రేవంత్‌రెడ్డి, టీపీసీసీ చీఫ్ మహేష్ కుమార్‌గౌడ్, రాష్ట్ర కాంగ్రెస్ వ్యవహారాల ఇన్‌చార్జి మీనాక్షి నటరాజన్‌లపై నమ్మకం ఉందని ఎన్ని ఆటంకాలు వచ్చినా తనను ఎమ్మెల్సీ చేసి తీరుతారని ఆయన వారికి ధీమాగా చెప్పి పంపిస్తున్నారు.

# విశ్వలింగ శతకం పుస్తకావిష్కరణ



రవీంద్ర భారతి, మేజర్ న్యూస్ 4 : ప్రముఖ రచయిత సాతుపాటి గంగయ్య రచించిన విశ్వలింగ శతకం పుస్తకావిష్కరణ సభ తెలంగాణ సాహిత్య అకాడమీ, చంద్రికా గ్రంథ మండలి సంయుక్త ఆధ్వర్యంలో రవీంద్రభారతిలోని తెలంగాణ సాహిత్య అకాడమీలో నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా తెలంగాణ రచయితల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు నాలేశ్వరం శంకరం పాల్గొని పుస్తకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సాతుపాటి గంగయ్య ఆధ్యాత్మిక విషయాలను పద్య రూపంలో తీసుకురావడం అభినందనీయమన్నారు. ప్రతి పద్యం అందరికీ అర్థమయ్యే రీతిలో సులభమైన వ్యవహార శైలిలో రచించారని పేర్కొన్నారు. భవిష్యత్తులో మరిన్ని పుస్తకాలు రచించాలని ఆకాంక్షించారు. ప్రముఖ సాహితివేత్త, చంద్రికా గ్రంథమండలి అధ్యక్షుడు డాక్టర్ ఎస్ విజయభాస్కర్ పుస్తక సమీక్ష చేస్తూ.. విశ్వలింగ శతకం పుస్తకాన్ని ప్రతి ఒక్కరు ఆదరించి అభిమానించాలని కోరారు. పుస్తకంలోని ప్రతి పద్యం భవిష్యత్ తరాలకు ఉపయోగకరంగా ఉంటుందన్నారు. కార్యక్రమంలో సాహిత్య అకాడమీ చైర్మన్ బాల చారి, ఇన్స్పెక్టర్ కావేటి శ్రీనివాసులు , పూర్వ ప్రధానాచార్యులు డాక్టర్ వెల్దండ సత్యనారాయణ, విశ్రాంత విద్యుత్ ఉద్యోగి డాక్టర్ రామన్ గౌడ్, సంస్థ ప్రధాన కార్యదర్శి డాక్టర్ వేముల నారాయణ, కావేటి ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

# శరన్నవరాత్రి ఉత్సవాల్లో ఘనంగా మహంకాళి అమ్మవారి నిమజ్జనం



ఖైరతాబాద్ మేజర్ న్యూస్ : శ్రీ శ్రీ శ్రీ మాతా మహంకాళి దేవాలయం ఆధ్వర్యంలో శరన్నవరాత్రి ఉత్సవాలు ఘనంగా కొనసాగుతున్నాయి. ప్రతి సంవత్సరం ప్రత్యేక భక్తిశ్రద్ధలతో జరిగే ఈ వేడుకలను గంగపుత్ర సంఘం సబ్జీ మండి ఆధ్వర్యంలో నిర్వహించారు. భక్తులంతా ఉత్సాహంగా పాల్గొని అమ్మవారిని దర్శించుకొని ఆశీర్వాదాలు పొందారు. శరన్నవరాత్రుల ఉత్సవాల భాగంగా నిమజ్జన కార్యక్రమం విశేషంగా జరిగింది. ఈ సందర్భంగా ముఖ్య అతిథులుగా ఎంపీ డీకే అరుణ హాజరై, మహంకాళి అమ్మవారి ఆశీర్వాదంతో సమాజం సుభిక్షంగా ఉండాలని కోరారు. గంగపుత్ర సంఘం అధ్యక్షులు దోర్తుల శ్రీనివాస్, ఉత్సవ కమిటీ అధ్యక్షుడు గుడుమని చంద్రకాంత్, ప్రధాన కార్యదర్శి కుడుముల విగ్నేష్, మంగలిపల్లి బాలనరసింహ, అల్లే వినోద్ కుమార్, చింత శ్రీకాంత్, గుడిమణి మధుకర్ తదితరులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. అలాగే ఉత్సవ కమిటీకి చెందిన సభ్యులు, స్థానికులు, మహిళలు, పిల్లలు పెద్ద సంఖ్యలో హాజరై ఈ మహొూత్సవాన్ని విజయ వంతం చేశారు. భక్తుల హర్షధ్వానాలతో నిమజ్జన శోభాయాత్ర అంగరంగ వైభవంగా సాగింది. ఈ వేడుకలో సంప్రదాయ డప్పులు, బజాలు మోగుతూ భక్తులు అమ్మవారిని నృత్యాలతో అలరించారు. గంగపుత్ర సంఘం ఆధ్వర్యంలో స్థానిక యువత, మహిళలు స్వయంగా ముందుకొచ్చి వాల ంటీర్లుగా పనిచేయడం విశేషం. భక్తి, ఉత్సాహం, శ్రద్ధలతో కొనసాగిన ఈ శరన్నవరాత్రి ఉత్సవాలు సబ్జీ మండి ప్రాంతంలో ఆధ్యాత్మిక వాతావరణాన్ని నెలకొల్పాయి.